
విలేఖరులు కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394
సంప్రదించగలరు ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
RNI : APBIL/2023/86665
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 181 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | గురువారం 25 జూలై 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE - 181 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 25 THUSDAY JUNE 2024 | PAGES : 8 | Rs :2-00

# చైనా నుంచి ముప్పు.. సరిహద్దు గ్రామాలపై 'కేంద్రం' నజర్!



దిల్లీ: దేశ రక్షణలో సరిహద్దు గ్రామాలు ఎంతో కీలకంగా వ్యవహరిస్తాయి. అయితే, చొరబాట్లు, అక్రమ రవాణాకు ఆస్కారమున్న ఆ ప్రాంతాల్లో అభివృద్ధి అంతంతమాత్రమే అని చెప్పవచ్చు.ముఖ్యంగా చైనా నుంచి ముప్పు పొంచివున్న వేళ కేంద్ర ప్రభుత్వం వాటిపై దృష్టి సారించింది. డ్రాగన్‌తో సరిహద్దు ఉన్న అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, లద్దాఖ్‌లలోని వందల గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల కోసం తాజా బడ్జెట్‌లో రూ.వెయ్యి కోట్లు కేటాయించింది.సరిహద్దు గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం 'వైబ్రంట్ విలేజెస్ ప్రోగ్రామ్' పేరుతో ఫిబ్రవరి 23, 2023న కేంద్ర ప్రభుత్వం ఓ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఆ గ్రామాల ప్రజల జీవన ప్రమాణాలను పెంచడం, తద్వారా వలసలను తగ్గించే ఉద్దేశంతో కేంద్రహోంశాఖ ఈ కార్యక్రమాన్ని చేపడుతోంది. ఇందులో భాగంగా 2022-23, 2025-26 మధ్యకాలంలో దాదాపు రూ.4800కోట్లు ఖర్చు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం గతంలో నిర్ణయించింది. ఈ క్రమంలో తాజా బడ్జెట్‌లో రూ.1050 కోట్లు కేటాయిస్తున్నట్లు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు.కీలకమైన సరిహద్దు గ్రామాల్లో ఉపాధి అవకాశాల విస్తరణకు 600 ప్రాజెక్టులను చేపడతామని కేంద్రం పేర్కొంది.

# రాజధాని ప్రాంతంలో నిర్మాణాల స్థితిగతులపై సాంకేతిక నిపుణులతో కమిటీ



అమరావతి: ఏపీ రాజధాని ప్రాంతంలో నిలిచిపోయిన నిర్మాణాల స్థితిగతులపై అధ్యయనానికి రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక నిపుణులతో కమిటీని నియమించింది. ప్రజారోగ్యశాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ ఛైర్మన్‌గా ఏర్పాటు చేసిన ఈ కమిటీలో సభ్యులుగా అర్‌అండ్‌బీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, ఏపీసీపీడీసీఎల్, ఏపీ సీఆర్డీయే, ఏడీసీ సంస్థలకు చెందిన చీఫ్ ఇంజినీర్లు, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నుంచి ప్రతినిధిని కూడా కమిటీలో నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.రాజధాని ప్రాంతంలో చేపట్టి వేర్వేరు నిర్మాణాల్ని పరిశీలించాలని సాంకేతిక కమిటీకి ఆదేశాలు జారీ చేసింది. నిలిచిపోయిన నిర్మాణ పనులు ఎక్కడి నుంచి ప్రారంభించాలన్న అంశంపై కమిటీ సూచనలు చేయనుంది. వివిధ నిర్మాణాల పటిష్టత, స్థితిగతుల్ని పరిశీలించి సిఫార్సులు చేయనున్న కమిటీ.. రాజధాని అమరావతిలో రహదారుల విధ్వంసం, పైపులైన్లు తదితర అంశాలను కూడా పరిశీలించనుంది.

# ఏపీలో మద్యం అక్రమాలపై సీఐడీతో విచారణ జరిపిస్తాం



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన మద్యం అక్రమాలపై సీఐడీతో విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. లోతైన విచారణ తర్వాత అవసరమైతే ఈ అంశాన్ని ఈడీకీ సిఫార్సు చేస్తామని స్పష్టం చేశారు.ఎక్సైజ్ శాఖపై బుధవారం శాసనసభలో శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "నేరస్థులు రాజకీయాల్లో ఉంటే రాజకీయాలు నేరాలమయమవుతాయి. నేరస్థుడే రాజకీయ నేత, సీఎం అయితే ఏం జరుగుతుందో గత ఐదేళ్లలో చూశాం. మేం విడుదల చేస్తోన్న 7 శ్వేతపత్రాలు చూస్తే రాష్ట్రం ఎంత నష్టపోయిందో తెలుస్తుంది"అని చంద్రబాబు అన్నారు. మద్యపాన నిషేధం, లిక్కర్ ఔట్‌లెట్స్ తగ్గింపు అని చెప్పి.. అన్నీ మరిచారని విమర్శించారు.ప్రజలకు హామీ ఇచ్చామంటే అమలు చేసేదిగా ఉండాలి. మద్యం ధరలు పెంచుకుంటూ పోతే తాగేవాళ్లు తగ్గుతారని చెప్పారు. పొరుగురాష్ట్రాలతో పోలిస్తే ధరలు విపరీతంగా పెంచారు. అయినా మద్యం వినియోగం అమాంతం పెరిగిపోయింది. అయినా, ఏపీలో ఆదాయం తగ్గింది. ఎందుకంటే పెరిగిన ఆదాయం వైకాపా నేతల జేబుల్లోకి వెళ్లింది. దేశంలో దొరికే లిక్కర్ ఏపీలో దొరకలేదు. ఐదు టాప్ బ్రాండ్ల కంపెనీలను తరిమేశారు. చెల్లింపు ఆలస్యం చేయడం, ఆర్డర్‌లు ఇవ్వకపోవడం వంటి చర్యలతో వేధించారు. లోకల్ బ్రాండ్లు తీసుకొచ్చి షాపుల్లో విక్రయించారు. ఏవి అమ్మితే అవే తాగి పరిస్థితికి తెచ్చారు. మద్యం అనేది ఒక వ్యసనం. పేదవాడు శారీరకంగా కష్టపడి బాధలు మర్చిపోయేందుకు తాగుతారు. వారి అలవాటును బలహీనంగా చేసుకొని దోచుకున్నారు.

### ఎక్సైజ్ శాఖ ప్రక్షాళన చేస్తాం

ప్రభుత్వంలోని ఇతర శాఖల్లో డబ్బును తీసుకొచ్చి ఎక్సైజ్ శాఖలో పెట్టుబడి పెట్టించారు. దీంతో ఆయా శాఖలకు దాదాపు రూ.250 కోట్ల నష్టం వాటిల్లింది. ఎక్సైజ్ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేయాలి. సరైన పాలసీలు తీసుకొచ్చి పేదలకు అందుబాటు ధరలో మద్యం లభించే విధంగా చూడటంతోపాటు డీఅడిక్షన్ సెంటర్లనూ ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. ఏ విధంగా ప్రక్షాళన చేయాలో శాసనసభ్యులు సలహాలు, సూచనలు ఇవ్వాలి. తప్పుచేసిన వాళ్లను కఠినంగా శిక్షిస్తేనే మళ్లీ తప్పు జరగకుండా ఉంటుంది. మంత్రులంతా వారి శాఖల్లోని అవకతవల్ని వెలికితీయాలి"అని చంద్రబాబు సూచించారు.

# అన్ని రాష్ట్రాల పేర్లను చెప్పలేం కదా: 'బడ్జెట్'పై నిర్మలా సీతారామన్



దిల్లీ: ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో... విపక్ష పార్టీలు పాలించే రాష్ట్రాలపై వివక్ష చూపారని ఇండియా కూటమి ధ్వజమెత్తింది.ఎన్డీయే ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా పార్లమెంటు లోపలా, వెలుపలా నిరసన వ్యక్తంచేసింది. అయితే, ఈ ఆరోపణలపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దీటుగా స్పందించారు. బుధవారం రాజ్యసభలో ప్రసంగించిన ఆమె.. బడ్జెట్ ప్రసంగంలోనే అన్ని రాష్ట్రాల పేర్లను చెప్పలేమంటూ విపక్షాలను దుయ్యబట్టారు.'కేంద్రం ప్రవేశపెట్టే ప్రతీ బడ్జెట్‌లో దేశంలోని అన్ని రాష్ట్రాల పేర్లను ప్రస్తావించే అవకాశం రాదు. మహారాష్ట్రలోని వందవన్‌లో పోర్ట్‌ను ఏర్పాటుచేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. కానీ, నిన్నటి బడ్జెట్‌లో మహారాష్ట్ర పేరును చెప్పలేదు. అలాగని.. తమను విస్మరించారని ఆ రాష్ట్రం భావిస్తోందా? బడ్జెట్ ప్రసంగంలో ఓ రాష్ట్రం పేరును ప్రస్తావించనంత మాత్రాన.. కేంద్రం నుంచి వారికి నిధులు వెళ్లవా? విపక్షాలది దారుణమైన ఆరోపణ. తమ రాష్ట్రాలకు ఏమీ ఇవ్వలేదన్న అభిప్రాయాన్ని ప్రజల్లో కల్పించాలని ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా ఇలాంటి కుట్రలు చేస్తున్నాయి" అని నిర్మలమ్మ దుయ్యబట్టారు.ఆమె సమాధానంపై విపక్షాలు అసంతృప్తి వ్యక్తంచేశాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సభ నుంచి వాకౌట్ చేశాయి. ఈసందర్భంగా రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. "బడ్జెట్‌లో రాష్ట్రాల మధ్య సమతుల్యత లేకపోతే అభివృద్ధి ఎలా సాధ్యపడుతుంది? దీన్ని మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. దీనిపై నిరసన తెలియజేస్తాం" అని అన్నారు.ఇక, సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ ప్రాంగణంలో ఇండియా కూటమి నేతలు బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు, ఎంపీ అఖిలేశ్ యాదవ్ మాట్లాడుతూ.. 'రైతులకు కనీస మద్దతు ధరపై చట్టబద్ధత కల్పించాలని ఎంతోకాలంగా డిమాండ్ చేస్తున్నాం. కానీ, ఈ బడ్జెట్‌లో కేంద్రం తమ మిత్రపక్షాలకు మాత్రమే 'మద్దతు ధర' ఇచ్చింది" అంటూ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు.

# ఏపీలో రైల్వే అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్




దిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. లోక్‌సభలో ఏపీలో రైల్వే ప్రాజెక్టులపై ఎంపీలు కేశినేని చిన్ని, సీఎం రమేశ్ ప్రశ్నలు అడిగారు.ఆంధ్రప్రదేశ్ చాలా ముఖ్యమైన రాష్ట్రమని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. గతంతో పోల్చితే కేటాయింపులు పెంచామని వెల్లడించారు. 2023-24 ఏడాదికి ఏపీకి రూ. 8,406 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. విజయవాడ రైల్వేస్టేషన్ అభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. అమరావతిలో రైల్వే స్టేషన్ ఏర్పాటుకు నిధులు కేటాయించినట్లు చెప్పారు.అమరావతి, విజయవాడ రైల్వేస్టేషన్ల అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని రైల్వే మంత్రి స్పష్టం చేశారు. ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. విజయవాడ స్టేషన్‌ను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. అనకాపల్లి స్టేషన్ గురించి వివరాలు నివేదిక రూపంలో ఇస్తానని చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని కేంద్రమంత్రి వెల్లడించారు.

# నీట్‌పై చేసిన వ్యాఖ్యలకు రాహుల్ క్షమాపణ చెబుతారా?



దిల్లీ: నీట్‌ను తిరిగి నిర్వహించాలనే అభ్యర్థనను తాజాగా సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈనేపథ్యంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై భాజపా విమర్శలు గుప్పించింది.దేశంలోని పరీక్షా విధానంపై రాహుల్ ప్రజల్లో అపనమ్మకాన్ని కలిగిస్తున్నారని భాజపా నేత రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు. ఇప్పటికైనా తను చేసిన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ రాహుల్ క్షమాపణలు చెబుతారా అని ఆయన ప్రశ్నించారు."దేశంలోని పరీక్షా విధానాల్లో మోసం జరుగుతుందంటూ ఇప్పటివరకు రాహుల్ ఆరోపిస్తూ వచ్చారు. ఇలా అసత్య ఆరోపణలు చేస్తూ ఆయన దేశంలోని విద్యావ్యవస్థ పరువు తీయాలనుకుంటున్నారా?.. కాంగ్రెస్ హయాంలో ఎన్నోసార్లు పేపర్ లీకులు జరిగాయి. ఇప్పుడు ఎందుకు ఆయన ఇలా దేశాన్ని అవమానిస్తున్నారు? తను చేసిన వ్యాఖ్యలకు రాహుల్ క్షమాపణ చెబుతారా? అంటూ రవిశంకర్ ప్రశ్నించారు.సుప్రీంకోర్టు 22, 23, 24 సంవత్సరాల ఫలితాలను పరిశీలించిందని, పరీక్షలో ఎలాంటి అవకతవకలు జరగలేదని స్పష్టం చేసిందని ఆయన పేర్కొన్నారు. నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాల్సిన అవసరం లేదని అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చిందని తెలిపారు. ఇకనైనా రాహుల్ ఇటువంటి అసత్య ప్రచారాలను మానుకోవాలని సూచించారు.కాగా మే 5న నిర్వహించిన నీట్-యూజీ 2024 పరీక్ష పేపర్ లీక్ ఆరోపణలు వచ్చినప్పటినుంచి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతున్నారు. బాధిత అభ్యర్థుల తరపున పార్లమెంటులో పేపర్ లీక్ అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. అయితే నీట్ పరీక్షను రద్దు చేసేందుకు మంగళవారం సుప్రీంకోర్టు నిరాకరించింది. పరీక్ష ప్రక్రియలో ఎలాంటి వ్యవస్థాగత ఉల్లంఘన లేదని పేర్కొంది. హజారీబాగ్, పట్నాలో పేపర్ లీక్ జరిగిందని వెల్లడించింది.

# ఎంతమంది పిల్లలుంటే అందరికీ 'తల్లికి వందనం': మంత్రి నారా లోకేశ్



అమరావతి: 'తల్లికి వందనం' పథకానికి విధివిధానాలను రూపొందిస్తున్నామని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. శాసన మండలిలో సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు.ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ 'తల్లికి వందనం' ఇస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు బడుల విద్యార్థులందరికీ ఈ పథకాన్ని వర్తింపజేస్తామన్నారు. గత ప్రభుత్వ వైఫల్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో 72వేల మంది విద్యార్థులు తగ్గారని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లోని మంచి విధానాలపై అధ్యయనం చేస్తామని తెలిపారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి విద్యాశాఖలో మంచి విధానాలను అమలు చేస్తామన్నారు.

# వైకాపాకు పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారు రోశయ్య రాజీనామా



గుంటూరు (పశ్చిమ): గుంటూరు జిల్లాలో వైకాపాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య రాజీనామా చేశారు. గుంటూరులో తన అనుచరులతో ఆత్మీయ సమావేశం నిర్వహించిన అనంతరం ఆయన ఈ ప్రకటన చేశారు.ఈ సందర్భంగా వైకాపాపై రోశయ్య తీవ్ర విమర్శలు చేశారు."వైకాపా కొందరు వ్యక్తుల చేతుల్లోనే నడుస్తోంది. కష్టపడిన వారికి పార్టీలో గుర్తింపు ఉండదు. ఉమ్మారెడ్డి అనుభవాన్ని వినియోగించుకోలేదు. మండలిలో ప్రతిపక్ష నేత విషయంలో కనీసం చర్చించలేదు. మండలిలో చైర్మన్ అన్నారు.. ప్రతిపక్ష నేతగా కూడా ఉమ్మారెడ్డికి అవకాశం ఇవ్వలేదు. గుంటూరు నుంచి ఎంపీ అభ్యర్థిగా నన్ను నిలబెట్టారు. కొందరు మానసికంగా కుంగదీశారు. ఎన్నికల తర్వాత కూడా వారి ఇష్టాలతోనే పార్టీని నడుపుతున్నారు. వైకాపాలో నేను కొనసాగలేను" అని రోశయ్య స్పష్టం చేశారు.

# రైతుల సమస్యలకు 'అంపైర్' ఉండాల్సిందే: సుప్రీంకోర్టు



దిల్లీ: సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్న రైతులకు, ప్రభుత్వానికి మధ్య విశ్వాసం లోపించినట్లు గమనించామని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.వారి డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వాలు కొన్ని చర్యలు చేపట్టాలని అభిప్రాయపడింది. శంభూ సరిహద్దు పరిస్థితులపై హరియాణా ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది."రైతుల సమస్యలను తీర్చేందుకు మీరు (కేంద్ర ప్రభుత్వం) కొన్ని చర్యలు చేపట్టాలి. లేదంటే వారు దిల్లీకి ఎందుకు రావాలనుకుంటారు? ఇక్కడి నుంచి మీరు మంత్రులను పంపిస్తున్నారు సరే.. కానీ, మీపై వారికి విశ్వాసం లోపించినట్లు కన్పిస్తోంది. స్థానిక సమస్యలను విస్మరించి మీరు స్వప్రయోజనాల గురించి మాత్రమే చర్చిస్తున్నారని రైతులు భావిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అన్నదాతలు, ప్రభుత్వం మధ్య విశ్వాసం కలిగించే ఓ తటస్థ అంపైర్ కావాలి. అలాంటి వ్యక్తిని మీరు ఎందుకు పంపించట్లేదు?" అని ధర్మాసనం కేంద్రాన్ని ప్రశ్నించింది.రైతుల డిమాండ్ల పరిష్కారం కోసం ఓ స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేయాలని సుప్రీం కోర్టు ప్రతిపాదించింది. ఈ కమిటీ సభ్యుల పేర్లను ఇవ్వాలని పంజాబ్ , హరియాణా ప్రభుత్వాలకు సూచించింది. దీనిపై వారం రోజుల్లోగా నిర్ణయం తీసుకోవాలని, అప్పటిదాకా శంభూ సరిహద్దుల్లో యథాతథ స్థితిని కొనసాగించాలని తెలిపింది. సరిహద్దులోని బారికేడ్లను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని రెండు రాష్ట్రాలను ఆదేశించింది.రైతుల ఉద్యమం సందర్భంగా హరియాణాలోని అంబాలాకు సమీపంలోని శంభూ సరిహద్దు వద్ద ఏర్పాటుచేసిన అడ్డుకట్టల్ని వారంలోగా తొలగించాలని ఇటీవల పంజాబ్-హరియాణా హైకోర్టు ఆదేశించింది. దీన్ని సవాల్ చేస్తూ హరియాణా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై ఇటీవల విచారణ జరిపిన న్యాయస్థానం.. రాష్ట్ర ప్రభుత్వం తీరుపై అసహనం వ్యక్తం చేసింది. "హైవేను ఒక రాష్ట్రం ఎలా దిగ్బంధిస్తుంది? ట్రాఫిక్‌ను నియంత్రించడం దాని బాధ్యత. జాతీయ రహదారిని తెరవండి.. కానీ, రాకపోకలను నియంత్రించండి" అని ధర్మాసనం ఆదేశించింది.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# జాతీయ రహదారితో బాపట్ల జిల్లాకు ఎంతో ప్రయోజనం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 24 : ఓడరేవు నుంచి పిడుగురాళ్ల వరకు నిర్మించే జాతీయ రహదారితో బాపట్ల జిల్లాకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. ఎన్ హెచ్ ఏ-167ఏ ఓడరేవు నుంచి పిడుగురాళ్ల జాతీయ రహదారి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు కలసి బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఎన్ హెచ్ ఎ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చీరాల జాతీయ రహదారి మీదుగా వెళ్తున్న జాతీయ రహదారి బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. చీరాల ఓడరేవు నుంచి పిడుగురాళ్ల వరకు 47 కిలోమీటర్ల పొడవునా నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణ పనులపై ఆయన ఆరా తీశారు. నూతనంగా నిర్మిస్తున్న జాతీయ రహదారి ప్రణాళిక, మ్యాప్ లను పరిశీలించారు. టెండర్ దారులు 13 శాతంగా చేపట్టిన నిర్మాణాలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి పర్చూరు మండలానికి చేరుకున్నారు. ప్రధాన పంట కాలువ మీదుగా వెళ్తున్న జాతీయ రహదారి, మేజర్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. మత్స్య సంపద, వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారి ఎంతో కీలకంగా మారనుందని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఓడరేవు నుంచి పిడుగురాళ్ల వరకు నూతనంగా నిర్మించే ఎన్ హెచ్ ఏ-167ఏ జాతీయ రహదారికి రూ.667 కోట్లు నిధులు విడుదలయ్యాయన్నారు. చీరాల మండలం ఓడరేవు వద్ద మొదలయ్యే జాతీయ రహదారి పర్చూరు వరకు సాగుతుందన్నారు. 35 కిలోమీటర్ల మేర బాపట్ల జిల్లాలోనే రహదారి నిర్మాణం జరుగుతుందన్నారు. రహదారి నిర్మాణం కొరకు 103 హెక్టార్ల భూమి అవసరం కానుందన్నారు. 22.30 హెక్టార్ల భూమి ప్రభుత్వానికి చెందినది కాగా, మిగిలిన 82.70 హెక్టార్లను భూ సేకరణ చేయాల్సి ఉందన్నారు. నాలుగు లైన్లతో నిర్మించే జాతీయ రహదారి 24 మీటర్ల వెడల్పు ఉంటుందని చెప్పారు. జిల్లాలో నుంచి వెళ్లే ఈ రహదారి 2025 డిసెంబర్ నెల చివరి నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నాలుగు మేజర్ బ్రిడ్జిలు, ఆరు అండర్ పాస్ లు ఉండేలా ప్రణాళికతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. జాతీయ రహదారి నిర్మాణ పనులలో నాణ్యతలో రాజీ పడరాదని ఎన్ హెచ్ ఏ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఓడరేవు నుంచి వచ్చే సముద్రంలోని మత్స్య సంపద విక్రయాలు ఇకనుంచి మరింతగా పెరుగుతాయన్నారు. వ్యవసాయంపై ఆధారపడిన బాపట్ల జిల్లాలోని వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి మార్గం సుగుమం అవుతుందన్నారు. ఆయన వెంట బాపట్ల, చీరాల ఆర్డిఓలు జి రవీందర్, జి సూర్యనారాయణరెడ్డి, ఎన్ హెచ్ ఏ ఇంజినీరింగ్ అధికారులు, రెవిన్యూ, తదితరులు పాల్గొన్నారు.



# నూతన ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలి



రాయల్ జర్నలిజం (రాయచోటి) జులై24 : రాష్ట్రంలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను నూతన ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నోబెల్ టీచర్స్ అసోసియేషన్(ఎన్ టిఏ)రాష్ట్ర బాధ్యులు రెడ్డి రమేష్,కొండూరు శ్రీనివాసరాజు లు డిమాండ్ చేశారు.బుధవారం వారు ఎన్ టి ఏ నేతలతో కలిసి విజయవాడలో మాజీ ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు ఏఎస్ రామకృష్ణ క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ ని కలిసి పలు రకాల ఉపాధ్యాయ సమస్యలపై ప్రాతినిధ్యం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు అత్యంత ఇబ్బందికరంగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి దాని స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు.అలాగే 12 వ పిఆర్సి అమలయ్యేలోగా ఉద్యోగ,ఉపాధ్యాయులకు మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని,117 జీవోను రద్దు చేయాలని, ఎంటీఎస్ ఉపాధ్యాయులకు పదవీ విరమణ వయసును 62 సంవత్సరాలకు పెంచాలన్నారు.అదేవిధంగా ఎం టి ఎస్ ఉపాధ్యాయులకు రావాల్సిన 12 నెలల జీతభత్యాన్ని వెంటనే మంజూరు చేయాలని,ప్రతి ఉన్నత పాఠశాలకు ఒక కంప్యూటర్ ఆపరేటర్ ను ఇవ్వాలని కోరారు. అలాగే నాడు-నేడు పనుల్లో జరిగిన కార్పొరేట్ అవకతవకలకు ప్రధానోపాధ్యాయులను బాధ్యులుగా చేయరాదని, కేజీబీవీ ఉపాధ్యాయులకు ఎంటిఎస్ ను అమలు చేయాలన్నారు.అంతేగాక ఇటీవల మైదాన ప్రాంతం నుంచి ఏజెన్సీ ప్రాంతానికి బదిలీ అయిన ఉపాధ్యాయులు తిరిగి మైదాన ప్రాంతానికి వచ్చేలా అనుమతించాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవచూపి ప్రభుత్వం ద్వారా పరిష్కారమయ్యేలా కృషి చేయాలని ఎమ్మెల్సీ రామకృష్ణను కోరినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ టి ఏ నాయకులు జయచంద్ర నాయుడు,భాస్కర్ నాయుడు,ఏబి రామకృష్ణంరాజు,నల్లమల రామాంజులు,కొండూరు మురళీమోహన రాజు,కులశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేరాల పరిశోధనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 24 : నేరాల నియంత్రణలో, నేరాల పరిశోధనలో సీసీ కెమెరాలు పాత్ర కీలకమని జిల్లా ఎస్పి తుషార్ డూడి తెలిపారు. బుధవారం సిసి కెమెరాల ఆవశ్యకతను గురించి జిల్లా ఎస్పి వివరించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నేరాలు జరుగుతున్న తీరు, నేరస్తులు నేరం చేసే విధానం అనేక విధాలుగా ఉంటున్నాయన్నారు. అందువలన నేరాలను చేదించడం పోలీస్ శాఖకు సవాలుగా మారుతుందని తెలిపారు. సీసీ కెమెరాల ఆదారంగా నేరాలను వేగవంతంగా చేదించ వచ్చునని తెలిపారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రాంతాలు, కూడళ్ళు, రద్దీ ప్రదేశాలలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చెయ్యాలని అధికారులకు సూచించారు. సీసీ కెమెరాలు వున్న ప్రదేశాలలో నేరస్తులు నేరాలు చెయ్యడానికి బయపడతారని, మహిళలకు, వ్యాపారస్తులకి భద్రత పెరుగుతుందని తెలిపారు. పోలీస్ స్టేషన్ ల పరిధిలలోని ముఖ్యమైన ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని పరిశీలించడం వలన ముందస్తుగా నేరాలు జరగకుండా నియంత్రించవచ్చని, అంతేకాకుండా నేరం జరిగిన తర్వాత నిందితుల కదలికలను గుర్తించడానికి, నిందితులు ఎవరనేది తెలుసుకోవడానికి సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సీసీ కెమెరాల వలన కలిగే ప్రయోజనాల గురించి, వాటి ఆవశ్యకతను గురించి ప్రజలకు, వ్యాపారస్తులకు అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులకు సూచించారు. గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకుంటూ వుండాలన్నారు. సీసీ కెమెరాల వలని 24/7 గంటలు నిఘా ఉంటుందని, దుకాణాల వద్ద, ఇంటి పరిసరాలలో ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే పటిష్టమైన భద్రత లభిస్తుందని, ముఖ్యంగా ఒంటరిగా ఉండే మహిళలు వారి ఇంటి పరిసరాలలో, రద్దీగా ఉండే వ్యాపార సముదాయాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పి ప్రజలకు సూచించారు.

# వెలగపూడి సుబ్బారావుకు ఘన నివాళి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 24 : బాపట్ల పట్టణం మొట్టమొదటి మున్సిపల్ చైర్ పర్సన్ వెలగపూడి సుబ్బారావు137 వ జయంతి కార్యక్రమం బుధవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో చంద్రకళా పార్కులో ఘనంగా జరిగింది. మున్సిపల్ కమిషనర్ వి నిర్మల్ కుమార్ ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. వెలగపూడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బాపట్ల కు పట్టణ శోభ కల్పించిన వారిలో అగ్రగణ్యులు వెలగపూడి సుబ్బారావు అని చెప్పారు. పట్టణ ప్రథమ మున్సిపల్ చైర్మన్ గా ఆయన బాపట్ల కు విశేష సేవలందించారు. విద్యుత్ దీపాలు, రోడ్లు వంటి మౌలిక సౌకర్యాల కల్పనకు ఆయన ఇతోధికంగా కృషి చేశారని. నీతి, నిజా యితీ,దాతృత్వాలకు ఆయన మారుపేరు అని పట్టణంలో బాలికల విద్యాలయం, అర్బన్ బ్యాంక్, రోటరీ క్లబ్ వంటి పలు సంస్థల స్థాపనకు ఆయన మూలపురుషుడుఅని చెప్పారు. న్యాయవాదిగా ఆయన నిబద్ధత, సేవా దృక్పథం అనన్య సామాన్యమైనవి. అటువంటి వారి నుండి నేటితరం స్ఫూర్తి పొందాల్సి ఉంది అని.పట్టణం నడిబొడ్డున అరెకరం స్థలం బాలికల పాఠశాలకు దానం చేసిన ఆయన త్యాగం మరపురానిది అని తెలిపారు. సుబ్బారావు విగ్రహాన్ని సముచిత స్థానం లో నెలకొల్పుతామని హామీ ఇచ్చారు. ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు మాట్లాడుతూ వెలగపూడి సుబ్బారావు బాపట్ల చరిత్ర తెలుపుతూ చంద్ర కళా పార్కుల్లో 'జయ స్థూపాన్ని' నెలకొల్పరని చెప్పారు. దానిని ఫోరం పునరుద్ధరించిందని వివరించారు. కార్యక్రమంలో ఏవీవీ ఉన్నత పాఠశాల హె చ్ మ్ వై.సత్యవతి, ఉపాధ్యాయులు ఉమామహేశ్వర రావు, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, చేజెర్ల సతీష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా గుర్రం జాషువా 53వ వర్ధంతి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 24 : "రాజు మరణించే ఒక తార రాలిపోయే సుకవి మరణించే నొక తార గగనమెక్కె రాజు జీవించు రాతి విగ్రహములందు సుకవి జీవించు ప్రజల నాల్కల యందు" అని కవి ఔన్నత్యాన్ని చాటి చెప్పిన కవి చక్రవర్తి గుర్రం జాషువా అని రావూరి నరసింహ వర్మ ప్రశంసించారు. సాహితీ భారతీ ఆధ్వర్యంలో బుధవారం జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో గుర్రం జాషువా 53వ వర్ధంతి సభకు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. గుర్రం జాషువా పాదాలకు గండ పెండేరం తొడిగి చెళ్ళపిళ్ళ వెంకట శాస్త్రి తన జన్మ ధన్యమైనదన్నారని వర్మ తెలిపారు. ప్రజా కవి డాక్టర్ శ్రీనివాసులు శ్రీనివాస్ మాట్లాడుతూ గుర్రం జాషువా ఒక మతానికి ఒక దేశానికి ఒక వర్గానికి కట్టుబడక సకల విశ్వానికి సంబంధించిన విషయాలను తాను కవితా వస్తువుగా స్వీకరించి తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారన్నారు. మాల్యాద్రి రావు మాట్లాడుతూ గుర్రం జాషువా కవితా విశారద, కవి కోకిల, కవి దిగ్గజ, మధుర శ్రీనాథ వంటి బిరుదులతో సత్కరింపబడ్డారని తెలియజేశారు. ఆదం షఫీ మాట్లాడుతూ గుర్రం జాషువా కావ్యాలే కాక రుక్మిణీ కళ్యాణం,ధ్రువ విజయం, దావీదు చరిత్ర, చిదానంద ప్రభావం, వంటి ఏడు నాటకాలు రచించారన్నారు. ఈ సభలో ఏం జాకబ్ పువ్వాడ వెంకటేశ్వర్లు కస్తూరి శ్రీనివాసరావు బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి తదితరులు గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జూలై 24 : వాసవి క్లబ్ వనిత క్లబ్ రామసమితం ఆర్యవైశ్యుల వారిచే శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి ఆసుపత్రి తిరుపతి మధురై అరవింద కంటి ఆసుపత్రి శాఖ వారి సౌజన్యంతో బుధవారం రామసముద్రం మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల నందు నిర్వహించిన ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి భారీగా స్పందన వచ్చింది. దాదాపు 250 మందికి ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దగ్గర చూపు మరియు దూరపు చూపు సమస్యలను ఉచితంగా పరిశీలించారు. కంటి పొర కంటి శుక్లము ఉన్న వారిని అదే రోజు మధ్యాహ్నం తిరుపతి అరవింద కంటి ఆసుపత్రికి 23 మందిని తీసుకెళ్లి ఉచిత భోజనం వసతి సౌకర్యాలు ఏర్పాటు చేసి ఉచిత కంటి చికిత్స గావించారు.రెండు రోజుల తర్వాత వారిని శిబిరం వద్దకు చేరుస్తారు. కంటి పొర కంటి శుక్లము ఉన్నవారు బిపి రక్తపోటు మధు చక్కెర వ్యాధితో బాధపడుతుంటే వాటిని తగ్గించుకొని సంబంధిత డాక్టర్ సర్టిఫికెట్లతో మరియు వారు వాడుతున్న మందుల వివరాలతో శిబిరం దగ్గరకు రావలసి ఉంటుందని తెలిపారు. అవసరమన్నచో శిబిరం వద్ద తక్కువ ధరకు ఇచ్చారు. గ్లో కోమ రెట్టిన కార్నియా ఇతర దృష్టి లోపం లేదా కంటి సమస్యలు ఉన్న యెడల తదుపరి పరీక్షల విషయంలో తగిన సలహాలు సూచించారు. రామసముద్రం ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారిని డాక్టర్ లీల మాట్లాడుతూ వాసవి క్లబ్ వనిత వారిని అభినందించారు ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించడం చాలా పుణ్య కార్యక్రమమని వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లీల, డాక్టర్ ప్రత్యూష, వాసవి క్లబ్ వనిత రామసముద్రం, ప్రెసిడెంట్ ఎం పూర్ణిమ, సెక్రెటరీ కె జయలక్ష్మి, ట్రెజరీ ఎం శరణ్య,శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి వైద్యశాల డాక్టర్ అర్చన, వైద్య సిబ్బంది. ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు వారి పిల్లలకి ఇచ్చే గొప్ప ఆస్తి ఆరోగ్యమే



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 24 : మూడో వార్డు రాజీవ్ గాంధీ కాలనీ ఎస్టి యానాదులు నివసించే ప్రాంతంలో డిబిఆర్సి బాపట్ల సిటీ కోఆర్డినేటర్ ఎన్ శ్రీలత ఆధ్వర్యంలో వేస్ట్ పిక్చర్స్ కు ఆరోగ్యం పరిశుభ్రతపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ చంద్రశేఖర రావు మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లలకి ఇచ్చే గొప్ప ఆస్తి ఆరోగ్యమేనని, తల్లిదండ్రులు వారి పిల్లలకు ఆరోగ్యంతో పాటు మంచి చదువును చెప్పించడమే వారికి ఇచ్చే గొప్ప వరమని చెప్పినారు. అలాగే మరొక ఏఎన్ఎం రాజేశ్వరి మాట్లాడుతూ వర్షాకాలంలో దోమలు ఈగలు రాకుండా ఇల్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆహారం వేడిగా తీసుకోవాలని ఆహారం తినే సమయంలో చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి, ఆరోగ్యం బాగాలేని సమయంలో హాస్పిటల్ కి మాత్రమే వెళ్లాలని కాన్పు సమయంలో సరైన మందులు వాడాలని తెలియజేశారు అలాగే శ్రీలత మాట్లాడుతూ కాచి చల్లార్చి నీరు మాత్రమే తాగాలని రెండు పూటలా స్నానం చేయాలని ఉతికిన బట్టలు ధరించాలని చెప్పినారు. వర్షాకాలంలో ఈగల, దోమలు ఆహార పదార్థాలపై వాలకుండ ఉండాలని వాటి వలన వాంతులు విరోచనాలు వంటి వ్యాధుల గురించి చెప్పడం జరిగినది. దురాల వాట్లకు ఆడవారు మగవారు దూరంగా ఉండటం వలన ఆరోగ్యం బాగుంటుందని చెప్పడం జరిగింది అలాగే గర్భిణీ వచ్చింది మొదలు కాన్పు అయ్యేవరకు హాస్పిటల్స్ లో చూపించుకుని కాన్పులు హాస్పిటల్ లోనే చేయించుకోవాలని పుట్టిన బిడ్డకు డేట్ అఫ్ బర్తు నమోదు చేసుకోవాలని అలాగే ఆధార్ కార్డు తీసుకోవాలని ఐదు సంవత్సరంలో దాటిన పిల్లల్ని స్కూల్లో జాయిన్ చేయాలని అన్నివేళలా డిబిఆర్సి తమకు తోడుగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ మున్సిపల్ ఎలిమెంట్ స్కూల్ హెచ్ఎం చంద్రశేఖర రావు, సెకండ్ సచివాలయం రాజేశ్వరి, జ్ఞానేశ్వరి లక్ష్మీ కవిత రమణ వెంకటేశ్వరమ్మ, రమ్య మొదలవారి పాల్గొన్నారు.

# భావదేవుని రథం నిర్మాణం త్వరలో పూర్తి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 24 : భావదేవుని రథం పనులను త్వరితగతిన పూర్తి చేసి స్వామి వారి దేవస్థానం వద్ద అందుబాటులో ఉంచాలని రథం పనుల నిర్మాణ కాంట్రాక్టర్ ను మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ కోరారు. పట్టణంలోని తూర్పు సత్రంలో స్థలంలో నిర్మాణం జరుగుతున్న శ్రీ రాజ్యలక్ష్మి సమేత క్షీర భావనారాయణ స్వామి వారి రథం పనులను బుధవారం ఆయన బిజెపి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ కోటి రూపాయల వ్యాయంతో భావదేవుని రథం నిర్మించాలని ప్రతిపాదనలు చేయగా 85 లక్షల రూపాయలు గత రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, మరో 15 లక్షల రూపాయలు తాను స్వామి వారి రథం నిర్మాణం కు విరాళంగా అందజేసినట్లు పేర్కొన్నారుఇప్పటికే చాలా వరుకు పనులు అయ్యాయని, త్వరలోనే పనులు పూర్తి చేసుకొని వేదమంత్రా లతో అర్చకుల ద్వారా ప్రత్యేక పూజలు రథం పూజలు అందుకుం టుందని తెలిపారు. వచ్చే భావనారాయణ స్వామి రథోత్సవానికి స్వామి వారు నూతన రథంపై భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, బాబు నాగేంద్ర, కోట్ర రామకృష్ణ, మోహన్ గౌడ్, బొడ్డు కృష్ణ చైతన్య, నాసిన మణికుమార్, కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక దన్యవాదాలు




రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 24 : నూతనంగా ప్రభుత్వం ఏర్పాటు అయిన అనంతరం కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బడ్జెట్ లో ప్రత్యేక స్థానం కల్పించడం ఎంతో హర్షించదగ్గ విషయం అని బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ అన్నారు. బుధవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఎన్డిఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు ఏర్పడిన తరువాత జరిగిన మొదటి బడ్జెట్ సమావేశాల్లోనే మన రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అందించిన సహకారానికి గాను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు కేంద్ర ఆర్థిక శాక మంత్రి నిర్మలా సీతారామన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అమరావతి నిర్మాణానికి 15,000 కోట్లు అందించడంతోపాటు పోలవరం నిర్మాణం పూర్తి చేసేందుకు ఆర్థిక తోడ్పాటు అందిస్తామని పార్లమెంటు సాక్షిగా కేంద్రప్రభుత్వం వెల్లడించడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. అదే విధంగా వెనుకబడ్డ ప్రాంతాలైన పలు జిల్లాలను అభివృద్ధి పరిచేందుకు మరింత తోడ్పాటు అందిస్తామని చెప్పారన్నారు. బాపట్ల జనసేన పార్టీ తరపున కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో జనసేన పార్టీ నాయకులు సుజిత్, చంద్రమోహన్, మరియు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిఓపి కట్టడిని నిర్మిద్దాం.. పర్యావరణాన్ని రక్షించుకుందాం !

## మున్సిపల్ కమిషనర్

రాయల్ జర్నలిజం (రాయచోటి) జూలై 24 : పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, పర్యావరణ సహిత, ఆరోగ్యకర ఆహ్లాదకర వాతావరణంలో వినాయక చవితి, జరిగేలా ప్రజల్లో అవగాహన పెంచాలని చేపట్టాలని అధికారులు నిర్ణించారు. అమయ్యజిల్లా కలెక్టర్ శ్రీధర్ ఆదేశాలతో రాయచోటి మున్సిపల్ కమీషనర్ వాసుబాబు ఆధ్వర్యంలో మున్సిపల్ రెవెన్యూ,పోలీస్,ఫైర్ మరియు ఏపీఎస్ పి డి సిఎల్ అధికారులు సమావేశమై పర్యావరణ రహిత వినాయక చవితి కి తీసుకోవలసిన నిర్ణయాల పై చర్చించారు. ఈ సందర్భంగా కమీషనర్ వాసు బాబు,తహసీల్దార్ జయన్న మాట్లాడుతూ సెప్టెంబర్ మాసంలో జరిగే గణేష్ ఉత్సవాల నిర్వహణకు మట్టితో చేసిన ఉత్సవ విగ్రహాలను మాత్రమే వినియోగించేలా ప్రజలు చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. అందుకోసం కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన నిబంధనల మేరకు ముందస్తుగా విగ్రహాల తయారీదారులకు ఇప్పటికే హెచ్చరికలు జారీ చేస్తూ పిఓపి విగ్రహల తయారీని అరికట్టి పర్యావరణ సహిత మట్టిబొమ్మలను మాత్రమే తయారు చేసి అమ్మకాలు చేపట్టేలా చర్యలు చేపట్టామని తెలిపారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పరిధిలో మట్టివిగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు చేసి నిమజ్జనం చేసేలా ప్రజలు ధార్మిక సంస్థలు సహకరించాలని కోరారు. మండపాలలో ప్లాస్టిక్ వస్తువులు, కవర్లు,



కప్పులు వాడారదని ప్రజలకు సూచించారు. కలెక్టర్ ఆదేశాలతో కాలుష్య నియంత్రణ మండలి కళా జాత ద్వారా మరియు పాఠశాలల్లో, పబ్లిక్ ప్రాంతాల్లో పోస్టర్లు, కరపత్రాలు, మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టామని పివోపి విగ్రహాల వాడకం వల్ల పర్యావరణానికి జరిగే అనర్థాలు, మట్టి విగ్రహాల వాడకం వల్ల జరిగే లాభాల గురించి తెలియజేస్తున్నామని . ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే వారిపై ధిక్కార చర్యలు తీసుకుంటామని . ఈ విషయంలో ఎన్ఫోర్స్మెంట్ టీమ్ కఠినంగా ఉండాలని సూచించారు. స్వచ్ఛంద సంస్థలు, ఎన్ఫోర్స్మెంట్ టీమ్ సమన్వయంతో అందరం కలసి పనిచేసి.. పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. మట్టి విగ్రహాల వాడకంతో ఆనంద వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకుకోవాలని త్వరలో గణేష్ ఉత్సవ మండపాల ఏర్పాటు కమిటీ సంఘ సభ్యులతో కూడా త్వరలో సమావేశము చేసి అవగాహన కల్పిస్తూ,మట్టి గణపతి విగ్రహాలు ఏర్పాటుకు ప్రోత్సహిస్తామని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి గణేష్ ఉత్సవాలు సజావుగా కాలుష్య రహితంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గణేష్ ఉత్సవ విగ్రహాల ఏర్పాటు విషయాలకు సంబంధించి.. ఎక్కడైనా ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే అధికారులకు, పోలీసు సిబ్బందికి సమాచారమివ్వలన్నారు. వినాయక ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు కాలుష్య నియంత్రణ మండలి ఇచ్చే సూచనలను తప్పక పాటించాలన్నారు. గణేష్ ఉత్సవాలకు మట్టి విగ్రహాల వాడకాన్ని ప్రోత్సహిస్తూ ప్రచురించిన గోడ పత్రాలు, కరపత్రాలను అధికారులు ఆవిష్కరించారు. ఈ సమన్వయ సమావేశం లో మున్సిపల్ కమీషనర్ వాసు బాబు,తహసీల్దార్ జయన్న,ఫైర్ అధికారి వెంకటరామి రెడ్డి,అర్బన్ ఎస్ఐ శ్రీహరి,విద్యుత్ శాఖ ఏ డి చాన్ బాషా, డిటి రామాంజనేయులు, టిపి ఒ లక్ష్మి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున,నాగేశ్వర రావ్ పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ పునరుద్ధరణకు శ్రీకారం



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జులై 24 : ఆగష్టు 15 వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 136 అన్నా క్యాంటీన్ లు పున ప్రారంభం కాబోతున్నాయి ఇందులో భాగంగా రాయచోటి మాసపేట మార్కెట్ యార్డు లో ఉన్నటువంటి అన్నా క్యాంటీన్ ప్రహరీ గోడ,మరియు పునరుద్ధరణ పనులను పరిశీలించిన మండిపల్లి లక్ష్మీరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ 2014 నుండి 2019 అధికారం ఉన్నంత వరకు పేద ప్రజలకి తక్కువ ధరకు నాణ్యమైన భోజనం అందించే దిశగా ఇవి ఏర్పాటు చేయడం జరిగింది. ఆ తరవాత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం వీటిని నిర్లక్ష్యం చేయడము తో పాటు అన్నా క్యాంటీన్ బిల్డింగ్ లను నిరుపయోగంగా వదిలివేయడం జరిగింది. ఇప్పుడు మళ్ళీ కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన వెంటనే మళ్ళీ వీటిని పున ప్రారంభం చేయడం చాలా సంతొషదాయకమన్నారు.

# చరిత్రత్మక నిర్మాణంగా ఏపి రాజధాని

## బిజెపి నాయకులు, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 24 : భారతదేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తుందని భారతీయ జనతా పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. బుధవారం స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఏర్పాటు తర్వాత అధికారం చేపట్టిన అనంతరం నూతనంగా ప్రభుత్వ ఏర్పాటు అయిన తరువాత మొదటి కేంద్ర బడ్జెట్ సమావేశంలో కేంద్ర ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏపీకి ప్రత్యేక స్థానం కల్పించారని చెప్పారు.రాజదాని నిర్మాణానికి 15 వేల కోట్లు మంజూరు చేయడంతో పాటు,రాష్ట్రానికి అవసరమైన నిధులను మంజూరు చేయుడానికి పార్లమెంట్ సాక్షిగా ప్రకటించారన్నారు.పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాజధాని లేని రాష్ట్రానికి,రాజదాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధుల ను ప్రకటించడంతో ఆంధ్ర రాష్ట్ర ప్రజల కలల సహకారం అవుతుందన్నారు.రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాలో,7 జిల్లాలు వెనకబడి ఉన్నాయని,వాటికి స్పెషల్ ప్యాకేజీ ప్రకటించారన్నారు.ఉన్నత చదువులు చదివి ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగులు ఇతర రాష్ట్రాలకు ఉద్యోగాలు వెతుకుంటూ వెళుతున్నారని,అలా కాకుండా రాష్ట్రంలో పరిశ్రమలు నిర్మించి ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.అన్ని రంగాలలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏపీని మరింత అభివృద్ధి చేసేందుకు ముందుకు వస్తుందని చెప్పారు.తీర ప్రాంతలను అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని,గతంలో ఎప్పుడూ లేని విధంగా అద్భుతమైన సాంకేతిక పాలన అందిస్తుందన్నామని వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో నూతన ఉత్తేజం తో పాలన చేస్తుందని,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సమర్థవంతమైన పాలన అందిస్తున్నారు.ఎన్నికల సమయంలో ప్రకటించిన పథకాలను ప్రజలకు అందించే విధంగా అన్ని విధాలుగా ముందుకు వెళు_న్నారు.రాష్ట్ర అభివృద్ధికి భారతీయ పార్టీ తరపున అన్ని విధాలుగా పూర్తి సహకారం ఉంటుంది.రాష్ట్ర అభివృద్ధిలో భారతీయ జనతా ముద్ర ప్రత్యేకంగా ఉంటుందని చెప్పారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన సమయంలో హేళన చేశారని హేళన చేసిన వ్యక్తులే నేడు అటు దేశంలో ఇటు రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పెద్దలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఆశ్చర్యపోతున్నారు అన్నారు. దేశంలో అన్ని నగరాలను అన్ని రాష్ట్రాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంత్రి వర్గం అభివృద్ధి చేస్తుంటే, ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ విప్లవాత్మకమైన పాలన అందిసస్తూ అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నారన్నారు. గత ఐదు సంవత్సరాల పాలనలో రాష్ట్రం అభివృద్ధికి ఆమడు దూరంగా ఉందని ఎన్డీఏ కూటమి ఏర్పడిన 50 రోజుల పాలనలోనే ప్రజలకు మంచి పాలన అందిస్తున్నారని కొనియాడాయారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాబు నాగేంద్ర,బొడ్డు కృష్ణ చైతన్య, కొక్కిలీగడ్డ శ్రీనివాసరాజు, నాసిన మణికుమార్,మణియాదవ్ తదితరులు.

# జోరుగా సాగుతున్న వ్యవసాయ పనులు



రాయల్ జర్నలిజం ( కర్లపాలెం ) జూలై 24 : మండల పరిధిలో వరి విత్తనాలు పోసే కార్యక్రమం జోరుగా సాగుతుంది. ఇటీవల వర్షాలు కురిసి తెరిపించటం తో రైతులు విత్తనాలు పోస్తున్నారు. కర్లపాలెం మండలం నల్రావారిపాలెం గ్రామంలో రైతులు బుధవారం ఒక్కరోజే భారీగా విత్తనాలు పోయటం, వెద పద్ధతిలో వరి విత్తనాలు పోశారు. విత్తనాలు పోయడానికి వాతావరణం అనుకూలంగా ఉ ండటంతో రైతులు వ్యవసాయ పనులకు ఆసక్తి చూపుతున్నారు అంతేకాకుండా వాతావరణం కూడా అనుకూలంగా ఉండటంతో వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

# మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్ని ప్రమాదంపై కొనసాగిన దర్యాప్తు

రాయల్ జర్నలిజం ( మదనపల్లె ) జూలై 24 : అన్నమయ్య జిల్లా మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదం పై మూడవరోజు దర్యాప్తు జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) ఆర్.పి. సిసోడియా జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీదర్, సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ లు బుధవారం మదనపల్లి సబ్ డివిజన్ కు సంబంధించి సచివాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్, మదనపల్లి సబ్ కలెక్టర్లు మదనపల్లి మండలం వెంకటప్ప కోట గ్రామంలో మ్యాపింగ్ చూసి



సర్వే రాళ్లను పరిశీలించారు. అనంతరం మదనపల్లి మండలం వెంకటప్పకోట, చిన్న తిప్ప సముద్రం ఒకటిలో గ్రామ సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ ఉన్నటువంటి ఎఫ్ ఎల్ ఆర్ రిజిస్టర్, అడంగల్, ఆర్.ఓ.ఆర్ 1(బి), 10(1) డిజిటల్ సర్వీస్ లకు సంబంధించిన రికార్డులను ఎలా నమోదు చేస్తున్నారని సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సబ్ రిజిస్టర్ ఆఫీస్ నందు భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎలా జరుగుతోందని ఇంచార్జీ సబ్ రిజిస్టర్ ను రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి తాహసిల్దార్ రమాదేవి, సర్వేయర్లు, వి ఆర్.ఓ.లు, డిజిటల్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంయుక్త కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆదర్శ రాజేంద్రన్



రాయల్ జర్నలిజం(రాయచోటి) జులై 24 : అన్నమయ్య జిల్లా నూతన సంయుక్త కలెక్టర్ గా నియమితులైన ఆదర్శ్ రాజేంద్రన్ బుధవారం ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారుల సహకారంతో, జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు నడిపించేందుకు కృషి చేస్తానన్నారు. అన్నమయ్య జిల్లా సంయుక్త కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించే ముందు బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిని రెవెన్యూ అతిధి హౌస్ నందు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంయుక్త కలెక్టర్ కు డిఆర్ఓ సత్యనారాయణరావు, మరియు వివిధ శాఖల అధికారులు మరియు కలెక్టరేట్ సిబ్బంది పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు.

# ఉన్న స్థలాన్ని వివాద స్థలంగా చిత్రీకరించేందుకే పులివెందులకు చెందిన దస్తగిరిని రాయచోటికి రప్పించారు..

## మైనారిటీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ వెల్లడి

రాయల్ జర్నలిజంరాయచోటి జులై 24: రాయచోటి పట్టణంలోని బీజలిగుట్ట సమీపంలో ఉన్న బూమ్ బూమ్ వరల్డ్ చిల్డ్రన్స్ పార్క్ ఉన్న స్థలాన్ని వివాద స్థలంగా చిత్రికరించి వేధించడం కోసమే గౌస్ సాబ్ వారసులు ఇనాముల్లా అతని అనుచరులు కలసి హత్య కేసులో ముద్దాయి అయిన పులివెందుల కు చెందిన దస్తగిరి ని రాయచోటి కి రప్పించి భయానకవాతావరణం సృష్టిస్తున్నారని ప్రముఖ వ్యాపార వేత్త బేపారి మహమ్మద్ ఖాన్ తెలిపారు. బుధవారం ఆయన రాయచోటిలోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ సర్వే నెంబరు 804 స్థలానికి సంబంధించి 1946 యాఖుబ్ సాబ్ కోర్టు కేళ్ళడం జరిగిందని సుదీర్ఘ విచారణ జరిపిన హైకోర్టు అందరీ డ్యాక్యుమేంట్లు తీసుకురావాలని టాంటాం వేసి అనంతరం సబ్ డివిజన్ చేయించి 1968 లో షుకుర్ మీయా వారసత్వానికి చెందిన వారు అమ్మకం మహబూబ్ సాబ్ కుమారుడు రియాజుల్లా కు హైదరాబాద్ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. గౌస్ సాబ్ వారసత్వం క్రింద సలావుద్దిన్ నకిలీ పాస్ బుక్కులు సృష్టించారని, వాటిని సైతం 1991 కడప ఆర్డీవో నకిలీ అని ధ్రువీకరిస్తూ షుకుర్ మీయా వారసుల ఆస్తి అని ధ్రువీకరిస్తూ ఉత్తర్వలిచ్చారన్నారు. అంతేకాక 1998 లో సైతం కడప జాయింట్ కలెక్టర్ సైతం షుకుర్ మీయా వారసులదే అని నిర్దారిస్తు ఉత్తర్వులిచ్చారన్నారు. 2005 రాయచోటి తహసీల్దార్ సైతం ఆస్తి ధృవీకరించారన్నారు. రెవిన్యూ రికార్డులలో ఆర్ఎస్ఆర్ షుకుర్ మీయా, ఆర్ఎచ్ పేజీల షుకుర్ మీయా మనవడు ఖాదర్ బాషా పేరిట రికార్డులు ఉన్నాయన్నారు. ఇక్కడ ఏక్కడ గానీ ఆన్లైన్ లో కానీ, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ గౌస్ సాబ్ వారసులకు లేదని తెల్లకాగితం సమాచారం ప్రింట్ తీసుకొచ్చి చూపించినంత మాత్రాన అది డాక్యుమెంట్ అవుతుందా అని ఆయన ప్రశ్నించారు. వారు చూపిస్తూన్న డాక్యుమెంట్ ప్రభుత్వానికి సంబంధించిన స్టాంప్ పేపర్... అధికారుల సీల్స్ కూడా లేవని కేవలం వివాదాస్పద స్థలంగా చిత్రీకరించి బ్లాక్ మెయిల్ చేయుడానికే తమపై బురదజల్లుతున్నారని ఆయన ఆరోపించారు. తమది కానీ ఆస్తి



కోసం అనేక మార్లు మండల, డివిజన్, జిల్లా కోర్టుల్లో వారికి ఉద్వాసనే లభించింది అన్నారు. గత ఐదేళ్లలో ఆ స్థలంలో అనేక లావాదేవీలు జరిగినా పట్టించుకోని గౌస్ సాబ్ వారసులు. ప్రశాంత వాతావరణం కలిగిన రాయచోటిలో హత్య కేసులోని నిందితుడిని రాయచోటి కి పిలిపించి భయాందోళన వాతావరణం తయారు చేస్తున్నారని ఆరోపించారు. షుకుర్ మీయా ఆస్తి తన వారసులకు వస్తుంది కానీ ఆయన సోదరుల వారసులకు ఏలా వస్తుందని ఆయన ప్రశ్నించారు.

# పురవీధులలో విహరించిన శ్రీ ద్రౌపతి దేవి ధర్మరాజులు, దుర్గమ్మ అమ్మవారు



రాయలు జర్నలిజం ( రామసముద్రం ) జూలై 24 : రామసముద్రం మండల కేంద్రంలో ఉన్నటువంటి శ్రీ దుర్గమ్మ ఆలయం నందు గత రెండు రోజులుగా జరుగుతున్న శ్రీ ద్రౌపతి దేవి ధర్మరాజుల మహో త్సవ ముల కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాత్రి ద్రౌపతి ధర్మరాజుల మెరివిని మరియు దుర్గలమ్మ మెరివిని అంగరంగ వైభవంగా నిర్వహించారు.అమ్మవారి ముందు చెక్కభజన కోలాటాలు చిన్నపిల్లల నృత్యాలు భారీ బళ్లారి డ్రమ్స్ నడుమ డీజే పాటలతో భారీ బాణాసంచా పేలుస్తూ అత్యంత వైభవంగా మెరివిని నిర్వహించారు. అమ్మవారిని పుష్ప పల్లకిపై తీర్చిదిద్ది అమ్మవారి ఊరేగింపు కార్యక్రమంలో మహిళలు ఇంటింటా కర్పూర హారతులు పట్టారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ ఊరేగింపు కార్యక్రమంలో బంధువులు స్థానికులు ప్రత్యేక మొక్కలు చెల్లించుకున్నారు. శ్రీ దుర్గమ్మ ధర్మరాజుల పుష్ప పల్లకి విద్యుత్ దీపాలంకరణతో అతి వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో భక్తులు అమ్మవారి సేవ కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆద్వర్యంలో ర్యాలీ

భీమవరం,జులై 24 (రాయల్ జర్నలిజం): కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆద్వర్యంలో ఎం.ఆర్.ఒ ఆఫీసు వద్దనుండి ర్యాలీ నిర్వహించి ప్రకాశం చౌక్ సెంటర్‌లో ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం మాట్లాడుతూ ఈబడ్జెట్ బడాకార్పోరేట్లకు వరాలు ఇచ్చి, ప్రజలపై భారాలు వేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ రాష్ట్ర ప్రజలకు తీవ్ర నిరాశ కలిగించిందన్నారు. మాటలే ఘనం, చేతులు శూన్యంగా ఉన్న ఈ బడ్జెట్‌ను ప్రజలంతా నిరసించాల న్నారు. కేంద్రంలో ప్రభుత్వం తెలుగుదేశం, జనసేన సపోర్ట్‌తో బిజెపి అధికారాన్ని పొందిదని ఆంధ్రరాష్ట్రానికి మేలు జరుగుతుందని ఆంధ్ర ప్రజలంతా ఎదురుచూసారు. కాని ఈ బడ్జెట్‌లో రాష్ట్రానికి ఒరిగింది ఏమీలేదన్నారు. రాజధాని నిర్మాణానికి సహాయంగా కాకుండా 15వేల కోట్లు అప్పుగా సర్దుబాటు చేస్తామని ప్రకటించడమంటే ఇంతకన్నా ద్రోహం మరొకటి లేదన్నారు. ప్రత్యేకహెూదా, పోలవరం ప్రాజెక్టుకు నిధులు,నిర్వాసితుల సమస్య,కడప స్టీల్‌ప్లాంట్, విశాఖ రైల్వేజోన్, ఊసేలేదన్నారు. కనీసం విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మం అని ఒక్కమాట కూడా మాట్లాడలేదు. నిత్యావసర వస్తువలు ధరల తగ్గిస్తాం అన్న ఊసేలేదన్నారు.వంటగ్యాస్, పప్పులు, ఉప్పులు, వంటనూనె ధరలు, పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గిస్తామని హామీ ఇవ్వలేదన్నారు.వ్యవసాయరంగానికి అవసరమైన నిదులు కేటాయింపులు లేవన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర ప్రస్తావన లేదన్నారు. బడ్జెట్‌లో రైతులు, కౌలురైతులు, వ్యవసాయకార్మికుల ఆత్మ హత్యల నివారణ,రుణమాఫీ ఊసేలేదన్నారు. ఉపాధి హామీ పథకం నిధులు, ఐసిడిఎస్‌కునిధులు పెంపులేదన్నారు. మూతబడిన పరిశ్రమలు తెరిపించే ప్రస్తావన, ఉపాది కల్పన చర్యలు లేవన్నారు. విద్య,వైద్యరంగాలకు తగిన కేటాయింపులు లేవన్నారు.

# వాలంటీర్లకు శుభవార్త... కీలక ప్రకటన చేసిన చంద్రబాబు ప్రభుత్వం

అమరావతి :తెలుగుదేశం పార్టీ తన ఎన్నికల ప్రచారంలో భాగంగా తాము అధికారంలోకి వస్తే వాలంటీర్ల వ్యవస్థను కొనసాగించడంతోపాటు వారికిస్తున్న రూ.5వేల వేతనాన్ని రూ.10వేలకు పెంచుతామని హామీ ఇచ్చింది.అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం కావడంతో వారికిచ్చిన హామీలను నెరవేర్చేందుకు ఆలస్యమవుతుండటంతో వాలంటీర్లంతా ఆందోళన చెందుతున్నారు. ఇటువంటి తరుణంలో చంద్రబాబు ప్రభుత్వం వారికి శుభవార్త వినిపించడమే కాకుండా కీలక ప్రకటన చేసింది.అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వైసీపీ దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ప్రశ్నోత్తరాల సమయం సందర్భంగా వాలంటీర్లకు సంబంధించిన ప్రశ్నను పంపించారు. దీనిపై సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి సమాధానం ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం వాలంటీర్ల వేతనాన్ని పెంచబోతున్నట్లు వెల్లడించారు. వాలంటీర్ల వ్యవస్థకు సంబంధించి ప్రస్తుతం అధ్యయనం చేస్తున్నామని, త్వరలోనే వారికి సంబంధించి మంచి నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలిపారు. అలాగే ఈ వ్యవస్థను కూడా రాష్ట్రంలో కొనసాగిస్తున్నట్లు చెప్పారు.వాలంటీర్ల వ్యవస్థకు సంబంధించి కొంత స్పష్టత రావాల్సి ఉందని ప్రభుత్వం చెబుతున్న తరుణంలోనే వారి వేతనాలను త్వరలోనే పెంచబోతున్నట్లు చెబుతుండటం ఆసక్తికరంగా మారింది. నిధుల కొరత వెంటాడుతున్న తరుణంలో రూ.10వేల పెంపు అనేది ప్రభుత్వానికి భారంగా మారుతుందా? అనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. వాలంటీర్లకు రూ.10వేల వేతనం పెంచి, వారి విద్యార్హతలను పరిశీలించి, వీరికి మూడు సంవత్సరాల కాలపరిమితితో మంచి ఉద్యోగంలో స్థిరపడేలా చేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. దీనికి సంబంధించిన విధివిధానాలు పూర్తయిన తర్వాత అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఈ మూడు సంవత్సరాల కాలంలో వీరికి ఎటువంటి విధులు కేటాయిస్తారా? అనేది ఆసక్తికరంగా మారింది.

# ఏపీలో ఉచిత గ్యాస్ పథకం అమలు పై ప్రభుత్వం ప్రకటన..!



అమరావతి : ఏపీలో ఎన్నికల హామీల అమలు పైన చర్చ మొదలైంది. కొత్త ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు దిశగా అడుగులు వేస్తోంది. అమ్మకు వందనం పథకం వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.సూపర్ సిక్స్ లో భాగంగా ఇచ్చిన ఇతర హామీల అమలు పైన కసరత్తు చేస్తోంది. అందులో భాగంగా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం పైన అసెంబ్లీలో మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టత ఇచ్చారు.ఎన్నికల ముందు టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించింది. అధికారంలోకి వస్తే అమలు చేస్తామని హామీ ఇచ్చింది. అందులో భాగంగా కుటుంబంలోని బడికి వెళ్లే ప్రతీ విద్యార్థికి రూ 15 వేలు తల్లికి వందనం పేరుతో అమలు చేస్తామని హామీ ఇచ్చింది. ఈ పథకం వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. తల్లితండ్రులు, మేధావులతో చర్చించి విధి విధానాలను ఖరారు చేయనున్నారు. అదే విధంగా ప్రతీ మహిళకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం పైన హామీ ఇచ్చారు.ఉచిత గ్యాస్ సిలిండర్ పథకంపై మంత్రి నాదెండ్ల మనోహర్ అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ ఉచిత గ్యాస్ సిలిండర్ పథకంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని అసెంబ్లీలో ప్రకటించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని ఆయన అసెంబ్లీలో స్పష్టం చేశారు. ఈ పథకం అమలు చేయటం ద్వారా ఏడాదికి ప్రభుత్వంపై ఎన్ని వేల కోట్ల భారం పడుతుందనేది అధ్యయనం కొనసాగుతోంది. అదే విధంగా పథకం అమలు చేయాలంటే ప్రభుత్వం ద్వారా జరిగే లబ్ది నేరుగా గ్యాస్ కంపెనీలకే సిలిండర్ డబ్బులు చెల్లించాలా లేక..లబ్ధిదారుల అకౌంట్లో డబ్బులు వేయాలా అనేదానిపై కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# హరీష్ రావుకు గట్టి ధమ్కీ ఇచ్చిన రేవంత్ రెడ్డి!



హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఇవాళ ఆర్టీసీపై వాడి వేడీగా చర్చ కొనసాగుతోంది. ముఖ్యంగా అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరుగుతోంది.ఆర్టీసీ అంశంపై హరీష్ రావుపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. మాజీ మంత్రి హరీశ్ రావు గతంలో ఆర్టీసీ కార్మిక గౌరవ అధ్యక్షుడిగా ఉన్నారని, ఆ పదవీ నుంచి ఆయనను తప్పించలేక ఏకంగా బీఆర్ఎస్ కార్మిక సంఘాలనే రద్దు చేసిందని గుర్తుచేసారు సీఎం రేవంత్ రెడ్డి.

**సభలో ఆర్టీసీపై రగడ**

ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసింది. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, వారి భవిష్యత్, ప్రజా రవాణా సదుపాయాలు తమ బాధ్యతలనీ ప్రభుత్వం పేర్కొంది. ప్రశ్నోత్తరాల సమయంలో అధికార-ప్రతిపక్షాల మధ్య ఆర్టీసీ ఉద్యోగుల అంశాలపై వాగ్వివాదం జరగటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ విషయం స్పష్టం చేశారు.

**హరీష్ రావుపై మండిపడిన రేవంత్ రెడ్డి**

ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని హరీష్ రావుకు ధమ్కీ ఇచ్చారు. దీర్ఘకాలం పాటు శాసనసభ్యులుగా ఉన్న బీఆర్ఎస్ సభ్యులు హరీష్ రావు స్పీకరు నిర్ణయాన్ని ప్రశ్నించటం సరికాదని అన్నారు. సభ అజెండా సభ సొత్తు అని చెబుతూ, ప్రతి సభ్యునికీ మాట్లాడే అవకాశం ఉంటుందని ఈ విషయంలో స్పీకరు నిర్ణయాన్ని ప్రశ్నించటం సరి కాదని అన్నారు. కొత్త సభ్యులు నిబంధనలు తెలుసుకుని వ్యవహరించాలని సూచించారు.

**ఆర్టీసీపై మంత్రి పొన్నం వ్యాఖ్యలు**

అంతకు ముందు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఆర్టీసీ కార్మికుల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అన్నీ చర్యలూ తీసుకుంటుందని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీని నిర్వాహక నష్టాలనుంచి బయటకు తెచ్చినట్లూ, మహాలక్ష్మి పథకం కింద ఇప్పటికే 2 వేల కోట్ల రూపాయిలను ఆర్టీసీకి అందించినట్లు చెప్పారు. ఆర్టీసీని గత ప్రభుత్వం అన్ని రకాలుగా నిర్వీర్యం చేసిందని మంత్రి ఆరోపించారు.

**గత ప్రభుత్వంపై ఆరోపణల వర్షం**

2013 నుండి పెండింగ్ లో ఉన్న 280 కోట్ల బాండ్ల బకాయిలలో 80 కోట్ల రూపాయిలను తమ ప్రభుత్వం చెల్లించినట్లూ, కొత్త బస్సులను కొనుగోలు చేసి సంస్థకు జవజీవాలు ఇచ్చినట్లూ మంత్రి చెప్పారు. మూడు వేల పైగా ఉద్యోగాల నియామకాలు చేపట్టినట్లూ, ఆక్యుపెన్సీని 95 శానికి పెంచినట్లూ పేర్కొన్నారు. 35 కోట్ల రూపాయిల భారం పడినా, ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం పీఆర్సి ఇచ్చినట్లు గుర్తు చేశారు.గత ప్రభుత్వం బడ్జెట్ లో 1500 కోట్ల రూపాయిలు పెట్టి, 400 కోటు కూడా ఖర్చు చేయలేదని ఆరోపించారు.

**పోడియం వద్దకు దూసుకెళ్లిన బీఆర్ఎస్.. రచ్చ రచ్చ**

అంతకు ముందు, బీఆర్ఎస్ సభ్యులు హరీష్ రావు ప్రశ్నలు లేవనెత్తుతూ, ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ ను ఎప్పటికీ పూర్తి చేస్తారని అడిగారు. మంత్రి సమాధానాలతో సంతృప్తి చెందని ఆర్టీసీ సభ్యులు తమకు నిరశన తెలిపే అవకాశం ఇవ్వలంటూ పదే, పదే స్పీకర్ పోడియం వద్దకు దూసుకు వెళ్ళడంతో అధికార ప్రతిపక్షాల సభ్యుల మధ్య వాగ్వివాదం జరిగింది. సీపీఐ సభ్యులు సాంబశివరావు మాట్లాడుతూ, 50 రోజుల పాటు ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు.

# చదువుల్లో సరస్వతి.. టాప్ ర్యాంకు వచ్చినా.. గొర్రెలు కాస్తూ!



అమరావతి : కొంత మందిని సర్వస్వతి కటాక్షిస్తే.. లక్ష్మీ దేవి కనికరించదు. ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని, కుటుంబానికి అండగా నిలవాలని అనుకున్నప్పటికీ ఆర్థిక పరిస్థితి సహకరించక మధ్యలోనే చదువులు ఆపేస్తున్నారు.ఎంతో ప్రతిభ ఉన్నప్పటికీ.. డబ్బుల్లేక నిస్సహాయత స్థితిలోకి జారుకుంటున్నారు. తల్లిదండ్రులకు చదివించే స్థోమత లేకపోవడంతో. . చివరకు చిన్న చితకా పనులకు వెళుతూ.. కాలం వెళ్లదీస్తున్నారు. ఇదిలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఓ గ్రామీణ యువతి పరిస్థితి ఇప్పుడు ఇలానే మారింది. ఎంతో కష్టపడి చదువుకుంది. ఎంతో మంది ఇంటర్ విద్యార్థులు కలలు కనే ఐఐటీలో ర్యాంక్ సాధించింది. కానీ చదువును కొనలేక.. మేకలు కాస్తుంది. అయితే తనను ఆదుకోవాలంటూ అభ్యర్థిస్తోంది. ప్రభుత్వం ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేయాలని వేడుకుంటుంది.తెలంగాణలోని రాజన్న సిరిసిల్లా జిల్లాలోని వీర్నపల్లి మండలం బదావత్ నాయక్ తండాకు చెందిన బదావత్ రాములు-సరోజ దంపతులకు ముగ్గురు అమ్మాయిలు. వీరిది రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబం. రాములు-సరోజలు వ్యవసాయ కూలీలు. తమ రెక్కల కష్టం మీదనే ఇద్దరు అమ్మాయిల్ని డిగ్రీ వరకు చదివించారు. ఈ ఇద్దరు తల్లిదండ్రులకు వ్యవసాయ పనుల్లో సాయపడుతున్నారు. మూడో కూతురు మధులత ఇంటర్లో మంచి మార్కులు తెచ్చుకుంది. అలాగే జేఈఈ మెయిన్‌లో ప్రతిభ కనబరిచి ఎస్టీ కేటగిరీలో 824వ ర్యాంక్ సాధించింది. ఆమెకు పాట్నా ఐఐటీలో సీటు లభించింది. అయితే ఈ ఆనందం ఎంతకాలం మిగల్లేదు. కాలేజీ ఫీజు రూ. 3 లక్షలు కట్టాలి. ఈ నెల 27వ తేదీన ఫీజు చెల్లించాల్సి ఉంది.తండ్రి అంత డబ్బు కట్టలేని పరిస్థితి. ఎక్కడో మారుమూల ప్రాంతంలో వ్యవసాయం చేసుకుంటూ బతుకుతున్నాడు. అంత డబ్బు కట్టలేక.. అప్పు తీసుకునే పరిస్థితి కాక సతమతమౌతుంది ఈ కుటుంబం. దీంతో డబ్బుల్లేక మేకలు కాయుడానికి వెళుతోంది మధులత. అయితే ఆమెకు చదువుకోవాలన్న జిజ్ఞాస ఉంది. దీంతో తనకు ప్రభుత్వం సాయం చేయాలని అభ్యర్థిస్తుంది ఈ గిరిజన పుత్రిక. తమ కూతుర్ని ఆదుకోవాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. ఇప్పటి వరకు తన రెక్కల కష్టం మీదే సంసారాన్ని లాక్కోచ్చాడు రాములు. ఇద్దర్ని డిగ్రీ వరకు చదివించాడు. మూడో పాప దగ్గరకు వచ్చేసరికి ఫీజు కట్టలేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. ఎవరైనా దాతలు ముందుకు రాకపోతారా అని ఎదురు చూస్తున్నారు దంపతులు. ఈ నేపథ్యంలో పాపను ఆర్థికంగా ఆదుకోవాలని అభ్యర్థిస్తున్నారు.

# ఏకకాలంలో రుణమాఫీ పెద్ద మోసం



హైదరాబాద్: ఏకకాలంలో రుణమాఫీ అనేది పెద్ద మోసమని, ఈ అంశాన్ని అసెంబ్లీ వేదికగా ఎండగట్టాలని భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సూచించారు. వివిధ రంగాలకు సంబంధించిన విధానాలు రూపొందించేందుకు రేవంత్ ప్రభుత్వానికి కొంత వ్యవధి ఇచ్చామని, అయితే 7 నెలలు గడిచినా విద్య, వైద్యం, విద్యుత్ సహా ఏ రంగంపైనా ఒక స్పష్టత లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. కొత్త విధానాలు రూపొందించుకోవడంలో పూర్తిగా విఫలమైందని, ఇప్పటివరకూ ఒక్క పాలసీ కూడా తయారు చేయలేకపోయిందని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో భారాస ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మంగళవారం కేసీఆర్ సుమారు మూడు గంటల పాటు భేటీ అయ్యారు. భారాస అధికారం కోల్పోవడానికి దారితీసిన పరిస్థితులు, రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ స్థితిగతులు, రాబోయే రోజుల్లో అసెంబ్లీ లోపలా.. బయటా పార్టీపరంగా అనుసరించాల్సిన కార్యాచరణ తదితరాలపై కేసీఆర్ సుదీర్ఘంగా ప్రసంగించారు. ''కాంగ్రెస్ ప్రభుత్వం పట్టు సాధించలేకపోయింది. కొత్త సర్కారుకు ఇచ్చిన గడువు ముగిసినందున ఇకపై ప్రజాక్షేత్రంలో మనం నిలబడాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రస్తుత ప్రభుత్వంపై ప్రజల్లో రోజురోజుకూ వ్యతిరేకత పెరుగుతోంది. ఇంకో 4 నెలలైతే బండారం పూర్తిగా బయటపడుతుంది. పాలనపై దృష్టి పెట్టకుండా బద్నాం చేసే పనిలోనే ఉన్నారు. అధికారంలోకి వచ్చేందుకు పార్టీలు హామీలు ఇవ్వడం సహజం. కానీ అధికారంలోకి వచ్చాక.. వాటి అమలు దిశగా చిత్తశుద్ధితో ప్రయత్నించకపోవడం ప్రజలను మోసగించడమే" అని కేసీఆర్ ఎండగట్టారు.

**గరళకంఠుడిలా దిగమింగుకుంటున్నా..**

"అనేక మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను తయారుచేసిన చరిత్ర భారాస పార్టీకి ఉంది. తెలంగాణ ఉద్యమ కాలంలో దిల్లీతో పాటు స్థానికంగా బలమైన శక్తులతో పోరాడాం. రాష్ట్ర సాధన, అభివృద్ధిలో మనది విజయగాథ. ప్రజలను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తీరును ప్రజలు గమనిస్తున్నారు. పార్టీలో ఉండేవారు ఉంటారు. వెళ్లేవారు వెళ్తారు. పార్టీలో ఉండాలా? వద్దా? అనేది వాళ్ల ఇష్టం. ఎక్కడో ఉన్నవారిని తీసుకొచ్చి నాయకులను చేస్తే.. పదవులు వచ్చాక పార్టీని వీడుతున్నారు. అలా వెళ్లేవారి గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పోతున్నారని అధైర్యపడొద్దు. కాంగ్రెస్‌కు ఆరుగురు ఎమ్మెల్యేలు ఉన్నా.. మళ్లీ అధికారంలోకి వచ్చారు. ప్రజలు తలచుకుంటే ఏమైనా జరగొచ్చు. పార్టీకి ఇది క్లిష్టసమయం అనే వాదన సరికాదు. ఇంతకంటే ఇబ్బందికర పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాం. లక్షల మంది కార్యకర్తలున్న పార్టీ మనది. ధైర్యం చెడకుండా జనంతో మమేకమవుదాం. ఇష్టంగా ప్రజాసమస్యలపై పోరాడాలి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఎమ్మెల్యేలు బాగా ఎదుగుతారు. శాసనసభ నిబంధనలను తెలుసుకోండి. ప్రతిపక్ష సభ్యులుగా మీ హక్కులను వినియోగించుకోండి. రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎందుకు ఆగమవుతాయి? నిరుద్యోగ సమస్యలను ఎందుకు పట్టించుకోవడం లేదు? రైతుబంధు విడుదలలో జాప్యమెందుకు? ఇలా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించండి" అని కేసీఆర్ పిలుపునిచ్చారు. ''రాజకీయంగా ఎదుర్కోలేక నా కుమార్తె కవితను కేసులో ఇరికించారు. బిడ్డ జైల్లో ఉంటే కన్నతండ్రిగా బాధ ఉండదా? ఎంతో బాధ ఉన్నా సంయమనంతో మౌనం పాటిస్తున్నా. నేను అగ్నిపర్వతంలా ఉన్నాను. గరళకంఠుడిలా బాధను దిగమింగుకుంటున్నా. ఎప్పుడు ఎక్కడ ఎలా కొట్టాలో నాకు తెలుసు" అని కేసీఆర్ పేర్కొన్నారు.

# జెట్ స్పీడ్‌తో తిరుమల ప్రక్షాళన



అమరావతి : పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల పవిత్రత జగన్ హయాంలో మంటగలిసింది. తిరుమల దేవుని సన్నిధిలో పారిశుద్ధం నుంచి ప్రతి విషయంలోనూ పూర్తి నిర్లక్ష్యం తాండవించింది.శ్రీవారి కల్యాణ కట్టలో పరిశుభ్రత కనుమరుగైంది. స్వామివారికి తలనీలాలు సమర్పించే భక్తులకు నిరంతరాయంగా వేడి నీరు అందే వసతి కూడా మృగ్యమైంది. తిరుమల కొండపై హోటళ్లు నాణ్యతకు, పరిశుభ్రతకు తిలోదకాలిచ్చేశారు. ఇక తిరుమలేశుని దర్శించుకునేందుకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సౌకర్యాల కల్పన విషయంలో తిరుమల తిరుపతి దేవస్థానం చేతులెత్తేసింది.అన్న ప్రసాద నాణ్యత నుంచి, తిరుమల దేవుని ప్రసాదమైన లడ్డూ నాణ్యత కూడా నాసిరకంగా మారిపోయింది. ఇక తిరుమల కొండపై అన్యమత ప్రచారం, టీటీడీలో అన్యమతస్థులకు కొలువుల సంగతి సరే సరి. ఈ పరిస్థితులన్నీ గమనించిన ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుమల నుంచే ప్రక్షాళన మొదలు కావాలని అన్నారు. అధికార పగ్గాలు చేపట్టిన వెంటనే తిరుమల ప్రక్షాళనపై దృష్టి సారించారు.దీంతో తిరుమల ప్రక్షాళన శరవేగంగా సాగుతోంది. ముందుగా ఆహార, ఆరోగ్య భద్రతపై దృష్టి సారించిన టీటీడీ ఆ దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. కౌస్తుభం సమీపంలోని బాలాజీ భవన్ లో నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఆహార పదార్థాలు లేవని గుర్తించిన అధికారులు ఆ హోటల్ ను సీజ్ చేశారు. అంతే కాకుండా ఈవో తిరుమల కొడపై పారిశుద్ధ్యం, పరిశుభ్రత, హోటళ్లలో నాణ్యతా లోపాలు, భక్తులకు సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించారు.అందులో భాగంగానే తిరుమలలోని ప్రధాన కల్యాణ కట్టను ఈవో, జేఈవో ఆకస్మిక తనిఖీ చేశారు. శ్రీవారి కల్యాణ కట్టలో పరిశుభ్రత ఇంకా మెరుగుపరచాలని, తలనీలాలు సమర్పించే భక్తులకు నిరంతరాయంగా వేడి నీరు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఈవో జె.శ్యామలరావు ఆదేశించారు. కళ్యాణ కట్టలో తల వెంట్రుకలను ఎప్పటికప్పుడు తీసివేసి ఆ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. బాత్ రూంలు, ఇతర హాల్స్ ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచడం ద్వారా భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు.కళ్యాణ కట్టలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి డిటిఎస్ ఏజెన్సీ వారు నాణ్యమైన శానిటరీ పరికరాలు, వస్తువులు ఎప్పటికప్పుడు సరఫరా చేసేటట్లు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కళ్యాణ కట్టలోని అత్యంత పాత గీజర్లు, పగిలిన టైల్స్ ను గమనించి వాటిని వెంటనే మార్చాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే విరిగిన నీటి కొళాయిలు, పనిచేయని ఎలక్ట్రికల్ స్విచ్ బోర్డులు స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న సివిల్, ఎలక్ట్రికల్, ఇతర ఇంజనీరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ఆ తరువాత మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రాన్ని ఈవో తనిఖీ చేశారు. టిటిడి అందిస్తున్న అన్న ప్రసాదాలలో అన్నం బాగా ఉడికిందా, కూరలు ఎలా ఉన్నాయని భక్తులను అడిగి తెలుసుకున్నారు. అన్నప్రసాదాలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. త రువాత చేతులు కడుగుకునే కుళాయిలు కొన్ని పనిచేయడం లేదని, వాటిని మార్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# మరింత పెరిగిన నీటిమట్టం - శ్రీశైలం గేట్లు ఎత్తేది ఎప్పుడు..? తాజా పరిస్థితి ఇదే



అమరావతి : మహారాష్ట్ర, కర్ణాటకలోనూ భారీ వర్షాలు పడుతున్నాయి. దీనికి తోడూ తెలుగు రాష్ట్రాల్లోనూ వర్షాలు కురుస్తున్నాయి. ఫలితంగా కృష్ణమ్మ పొంగిపోర్లుతుంది.ఆయా ఉప నదులు కూడా జోరుగా ప్రవహిస్తున్నాయి. ఎగువ నుంచి వస్తున్న వరదలతో కృష్ణా బేసిన్ లో ఉన్న ప్రాజెక్టులకు జలకళ సంతరించుకుంది. దీంతో జురాల, శ్రీశైలం ప్రాజెక్ట్ లకు వరద ప్రవాహం కొనసాగుతోంది.ఎగువ నుంచి కొనసాగుతున్న వరద ప్రవాహంతో శ్రీశైలం జలాశయంలో నీటిమట్టం పెరుగుతోంది. జురాల నుంచి 1,50,434 క్యూసెక్కుల వరద చేరుతోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం బుధవారం ఉదయం 9:18 గంటల సమయానికి 846.9 కు చేరింది. నీటినిల్వ 73.67టీఎంసీలుగా నమోదైంది. వరద ప్రవాహం కొనసాగుతున్న క్రమంలో%ా% నీటినిల్వలు క్రమంగా పెరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్ట్ నుంచి ఎలాంటి ఔట్ ఫో లేదు.శ్రీశైలం పూర్తి స్దాయి నీటి మట్టం 885 అడుగులుగా ఉంటుంది. ఫలితంగా శ్రీశైలం డ్యామ్ నిండడానికి మరింత సమయం పట్టే అవకాశం కనిపిస్తోంది. పూర్తిస్థాయిలో డ్యామ్ నిండాలంటే 885 అడుగులకు నీరు చేరాల్సి ఉంటుంది. తాజా పరిస్థితి చూస్తే.. ఇప్పుడే గేట్లు ఎత్తే పరిస్థితి లేదు. కృష్ణమ్మ మరింతగా పరవళ్లు తొక్కితేగాని శ్రీశైలం నిండే అవకాశం ఉంటుంది. అప్పుడు మాత్రవే గేట్లు ఎత్తనున్నారు.సాధారణంగా భారీ వర్షాల నేపథ్యంలో.. శ్రీశైలంలో గేట్లు ఎప్పుడు ఎత్తుతారని టూరిస్టులు ఎదురుచూస్తూ ఉంటారు. గేట్లు ఎత్తినప్పుడు.. భారీ స్థాయిలో పర్యాటకులు తరలివస్తారు. ఎగువ రాష్ట్రాల్లో వర్షాలు ఎక్కువగా కురుస్తున్న నేపథ్యంలో%ా%. శ్రీశైలం ప్రాజెక్ట్ నిండటం ఖాయంగానే కనిపిస్తోంది.ఇక నాగార్జున సాగర్ లో చూస్తే బుధవారం ఉదయం 10:21 గంటలకు చూస్తే%ా%. 503.6గా నీటిమట్టం ఉంది. ఈ ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులుగా ఉంది. ప్రస్తుతం 121.06 టీఎంసీల నీటి నిల్వ ఉండగా... ప్రస్తుతం ఇన్ ఫ్లో 7,023గా ఉంది. 8,896క్యూసెకుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

**శాంతించిన గోదావరి...!**

మరోవైపు భద్రాచలం వద్ద గోదావరి తగ్గుముఖం పట్టింది. దీంతో భయం గుప్పిట్లో కాలం గడిపిన ఏజెన్సీ గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. వరద నివారణ చర్యలు చేపట్టడంలో ప్రభుత్వ యంత్రాంగం సక్సెస్ అయింది.బుధవారం పూర్తిగా శాంతించిన స్థితిలో గోదావరి ప్రవాహం సాగుతోంది. ఉదయం 06:00 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి నది ప్రవాహం 47.4అడుగులకు చేరుకున్నట్లు సిడబ్ల్యుసి అధికారులు తెలియజేశారు. దీంతో రెండో ప్రమాద హెచ్చరికను ఉపసంహరిస్తున్నట్లు అధికారులు అధికారికంగా ప్రకటించారు. కాగా మొదటి ప్రమాద హెచ్చరిక మాత్రం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇదిలా ఉండగా నేటి సాయంత్రానికి గోదావరి నది ప్రవాహం సాదారణ స్థితికి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.మూడవ ప్రమాద హెచ్చరిక స్థాయి 53 అడుగులు దాటుతుందని అధికారులు భావించిన నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. నష్ట నివారణా చర్యల్లో అధికారులు సక్సెస్ అయ్యారు. ఇదే క్రమంలో కిన్నెరసాని, తాలిపేరు ప్రాజెక్టులకు వరద ఉధృతి తగ్గింది. కిన్నెరసానికి కేవలం 2 వేల క్యూసెక్కుల నీరు మాత్రమే చేరుకుంది.

# బంగారం నిల్వలున్న టాప్-20 దేశాలు.. భారత్ ఎన్నో స్థానం అంటే..



అమరావతి : దేశాలు బంగారం నిల్వలను ఎందుకు ఉంచుకుంటాయి? ఎందుకంటే బంగారం నిల్వలు ఒక దేశం ఆర్థిక స్థిరత్వానికి కీలకం. ముఖ్యంగా ఆర్థిక అనిశ్చితి సమయంలో విశ్వసనీయమైన విలువ గల స్టోర్‌గా పనిచేస్తాయి. 1970లలో అధికారికంగా రద్దు చేయబడినప్పటికీ, అనేక దేశాలు బంగారు నిల్వలను నిర్వహిస్తాయి. పెరుగుతున్న ఆర్థిక అనిశ్చితి కారణంగా బంగారం నిల్వలకు డిమాండ్ పెరుగుతోంది. సెంట్రల్ బ్యాంక్‌లు మరోసారి బంగారానికి ప్రాధాన్యతనిచ్చే సురక్షిత ఆస్తిగా మొగ్గు చూపుతున్నాయి. ఇందులో అత్యధిక బంగారు నిల్వలు ఉన్న టాప్ 20 దేశాల గురించి తెలుసుకుందాం. దేశాలవారీగా బంగారు నిల్వల ర్యాంకింగ్‌ను పరిశీలిద్దాం. బంగారానికి ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక స్థానం ఉంది. పసిడికి మహిళలు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. ఏ సీజన్‌లో అయినా బంగారం కొనుగోళ్లు జరుగుతూనే ఉంటాయి. ఇక పండగలు, పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలలో అయితే పెద్దగా చెప్పాల్సిన అవసరం లేదు. వినియోగదారులతో షాపులన్ని కిటకిటలాడుతుంటాయి. అయితే ప్రపంచ వ్యాప్తంగా బంగారానికి డిమాండ్ ఎప్పుడూ ఉంటుంది. బంగారం అనేది పెట్టుబడులో కీలక పాత్ర పోషిస్తుంటుంది. ముఖ్యంగా ఆర్థిక అనిశ్చితి సమయాల్లో విశ్వసనీయమైన విలువ నిల్వగా పనిచేస్తాయి. ఫోర్బ్స్ ప్రకారం, దేశాలు తమ కరెన్సీ, నిర్దిష్ట పరిమాణంలో బంగారం మధ్య స్థిరమైన మారకపు రేటును నిర్ణయించడం ద్వారా తమ కాగితం కరెన్సీ విలువను బంగారంతో ముడిపెట్టాయి . ముఖ్యంగా జారీ చేసిన ప్రతి యూనిట్ కరెన్సీ బంగారంలో సమానమైన విలువను కలిగి ఉంది.

అతిపెద్ద బంగారు నిల్వలు కలిగిన టాప్ 20 దేశాల జాబితా:

1వ స్థానంలో %ఖూూ% ప్రపంచంలో అత్యధికంగా 8,1336.46 టన్నుల బంగారు నిల్వలు ఉన్నాయి.

2వ స్థానంలో జర్మనీ ఉంది. ఇక్కడ 3,352.65 టన్నుల బంగారం నిల్వలున్నాయి.

3వ స్థానంలో ఇటలీ ఉంది. ఇక్కడ 2,451.84 టన్నుల బంగారం నిల్వలున్నాయి.

4వ స్థానంలో ఫ్రాన్స్. ఇక్కడ 2,436.88 టన్నుల బంగారం నిల్వల ఉన్నాయి.

5వ స్థానంలో రష్యా. ఇక్కడ 2,332.74 టన్నుల బంగారం నిల్వలు.

6వ స్థానంలో చైనా ఉంది. ఇక్కడ 2,262.45 టన్నుల బంగారం నిల్వలు

7వ స్థానంలో స్విట్జర్లాండ్ ఉంది. ఇక్కడ 1,040.00 టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయి

8వ స్థానంలో జపాన్. ఇక్కడ 845.97 టన్నుల బంగారం నిల్వలు.

9వ స్థానంలో భారత్ ఉంది. మన దేశంలో 822.09 టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయి.

10వ స్థానంలో నెదర్లాండ్స్. ఇక్కడ 612.45 టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయి.

11వ స్థానంలో టోక్యో. ఇక్కడ 570.30 టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయి.

12వ స్థానంలో తైవాన్ ఉంది. ఇక్కడ 423.63 టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయి.

13వ స్థానంలో పోర్చుగల్. ఇక్కడ 382.63 టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయి.

14వ స్థానంలో పోలాండ్ ఉంది. ఇక్కడ 359.89 టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయి.

15వ స్థానంలో ఉజ్బెకిస్థాన్. ఇక్కడ 357.69 టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయి.

16వ స్థానంలో సౌదీ ఆరేబియా ఉంది. ఇక్కడ 323.07 టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయి.

17వ స్థానంలో ఖాజాకిస్థాన్ ఉంది. ఇక్కడ 310.62 టన్నుల గోల్డ్ నిల్వలున్నాయి.

18వ స్థానంలో యూనైటెడ్ కింగ్‌డమ్ (%ఖఖ%) ఉంది. ఇక్కడ 310.29 టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయి.

19వ స్థానంలో లెబనాన్ ఉంది. ఇక్కడ 286.83 టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయి.

20వ స్థానంలో స్పెయిన్ ఉంది. ఇక్కడ 281.58 టన్నుల బంగారం నిల్వలున్నాయి.

దేశాలు బంగారం నిల్వలను నిర్వహించడానికి ఒకటి కాదు, అనేక కారణాలు ఉన్నాయి. మొట్టమొదట బంగారం ఒక స్థిరమైన, ఆధారపడే విలువ గల స్టోర్‌గా గుర్తింపు ఉంది. ముఖ్యంగా ఆర్థిక పరిస్థితుల్లో బంగారాన్ని నిల్వ చేయడం ద్వారా దేశాలు తమ ఆర్థిక స్థిరత్వంపై విశ్వాసాన్ని కలిగిస్తాయి.

**అత్యధికంగా బంగారం నిల్వలు ఉన్న దేశాలు ఏవి?**

అత్యధికంగా బంగారం నిల్వలు ఉన్న మొదటి 3 దేశాలలో యునైటెడ్ స్టేట్స్, జర్మనీ, ఇటలీ ఉన్నాయి. యునైటెడ్ స్టేట్స్ అత్యధిక బంగారు నిల్వలను కలిగి ఉంది. అలాగే జర్మనీ, ఇటలీ, ఫ్రాన్స్ అతిపెద్ద బంగారు నిల్వలను కలిగి ఉన్న తదుపరి మూడు దేశాలలో కలిపి మొత్తంగా దాదాపుగా ఎక్కువ నిల్వలను కలిగి ఉంది.

**బంగారు నిల్వలలో భారతదేశం ర్యాంకింగ్ ఏమిటి?**

గ్లోబల్ గోల్డ్ రిజర్వ్‌లలో భారతదేశం గణనీయమైన స్థానాన్ని కలిగి ఉంది. అత్యధిక బంగారు నిల్వలు ఉన్న దేశాల జాబితాలో భారత్ 9వ స్థానంలో ఉంది. బంగారం పట్ల గొప్ప సాంస్కృతిక అనుబంధం, బంగారం చరిత్ర సంప్రదాయ విలువలు, భారతదేశం బంగారు నిల్వలు దాని ఆర్థిక స్థిరత్వానికి దోహదపడతాయి. దేశ ఆర్థిక వ్యవస్థలో బంగారం కీలక పాత్ర పోషిస్తున్నాయి.

# కడప జిల్లా పోలీసులకే ఝలక్ ఇచ్చిన ఎమ్మెల్యే మాధవి రెడ్డి.. ఏం చేశారంటే..?



కడప : జిల్లా పోలీసుల తీరుపై కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి మండిపడుతున్నారు. విత్ అవుట్ ఇన్ఫర్మేషన్ తో గన్‌మెన్లను కుదించడంపై మనస్తాపం చెందారు. అసలు ఎలాంటి సెక్యూరిటీ అవసరం లేదంటూ ఉన్న గన్‌మెన్‌లను సైతం వెనక్కి పంపారు ఎమ్మెల్యే మాధవి. కడప జిల్లా రాజకీయాల్లో ఫైర్ బ్యాండ్‌గా పేరు తెచ్చుకున్న ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవిరెడ్డి గన్ మెన్‌ల తొలగింపు ఇష్యూ .. ఇప్పుడు జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మాధవిరెడ్డి భర్త తెలుగు దేశం పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డికి నిన్నటి వరకూ ఉన్న వన్ ప్లస్ వన్ గన్‌మెన్‌లను తొలగించారు కడప పోలీసులు. వారిని వెనక్కి రావాలని పిలిచారు. అదే క్రమంలో కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డికి ఉన్న టూ ప్లస్ టూ గన్ మెన్లను వన్ ప్లస్ వన్‌కు కుదించారు. వారిని వెనక్కి రావాలంటూ పిలిచారు. అయితే ఎలాంటి ఇన్ఫర్మేషన్ లేకుండా తనకు సెక్యూరిటీ కుదించడంపై పోలీసుల తీరుపై ఆగ్రహించారు ఎమ్మెల్యే మాధవిరెడ్డి. కనీసం సెక్యూరిటీని వన్ ప్లస్ వన్‌కి తగ్గిస్తున్నట్లు తనతో ఒక్క మాటన్న చెప్పకుండా.. సెక్యూరిటీకి కాల్ చేసి రమ్మనడంపై ఎమ్మెల్యే మనస్థాపం చెందారు. తమకు ఎలాంటి థ్రెట్ లేదని.. షో తనకు వన్ ప్లస్ వన్ సెక్యూరిటీ కూడా అవసరం లేదంటూ ప్రజెంట్ ఉన్న వారిని వెనక్కి పంపించారు ఎమ్మెల్యే. మరోవైపు అసెంబ్లీ సమావే శాలకు సైతం సెక్యూరిటీ లేకుండా హాజరయ్యారు ఎమ్మెల్యే మాధవి రెడ్డి. గన్ మెన్ల ఇష్యూ జిల్లాలో సంచలనంగా మారింది. గతంలో తనకు కడప వైసీపీ అభ్యర్థి తమ్ముడి నుంచి థ్రెట్ ఉందంటూ మాధవిరెడ్డి కడప జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. దాంతో అప్పటి ఎస్పీ ఆమెకు గన్‌మెన్లను కేటాయించారు. ఆమె భర్తకు వన్ ప్లస్ వన్ ఇచ్చారు. ఇప్పుడు సెడన్‌గా విత్ అవుట్ ఇన్ఫర్మేషన్ లేకుండా గన్‌మెన్‌లను తొలగించారనేది ఎమ్మెల్యే వర్షన్. దీనిపై మాత్రం జిల్లా పోలీసులు ఇప్పటివరకూ స్పందించలేదు. సెక్యూరిటీ కుదించడంపై జిల్లా పోలీసులు ఏం చెప్తారనేదానిపై ఉత్కంఠగా నెలకొంది. ఇక మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కడపలో పోటీ చేసిన మాధవిరెడ్డి.. ఏపీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషాపై భారీ మెజార్టీతో గెలిచారు. ఏకంగా మాజీ సీఎం ఇలాకాలో టీడీపీ జెండా ఎగురువేసి.. మాటల తూటాలతో ఫైర్ బ్రాండ్‌గా పేరు తెచ్చుకున్నారు. ఎన్నికల అనంతరం తాను అంజాద్ బాషాపై కాదు.. జగన్‌పైనే గెలిచానంటూ కీలక కామెంట్స్ చేశారు మాధవి రెడ్డి. అలాంటి ఎమ్మెల్యేకి సెక్యూరిటీ తగ్గించడం కలకలం రేపుతోంది.

# ప్రకాశం జిల్లాలో విషాదం, స్కూటీపై తెగిపడిన కరెంట్ తీగ -ముగ్గురు యువకులు మృతి



అమరావతి : ప్రకాశం జిల్లా కనిగిరి మండలం పునుగోడు ఎస్టీ కాలనీలో ఘోర ప్రమాదం జరిగింది. స్కూటీపై వెళ్తోన్న ముగ్గురు యువకులపై కరెంటు తీగ తెగిపడింది. విద్యుత్ షాక్ తో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. స్కూటీలో ఉన్న పెట్రోల్ వలన స్కూటీకి మంటలు అంటుకోవడంతో ముగ్గురు యువకుల మృతదేహాలు 40 శాతానికి పైగా కాలిపోయాయి. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారిస్తున్నారు. ప్రకాశం జిల్లా కనిగిరి మండలం పునుగోడు వద్ద బైక్ పై వెళ్తోన్న ముగ్గురు విద్యార్థులపై కరెంట్ తీగలు తెగిపడ్డాయి. ఇవి 11 కేవీ మెయిన్ లైన్ విద్యుత్ తీగలు కావటంతో... ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మంటలు చెలరేగి వారి మృతదేహాలు పాక్షికంగా దహనమయ్యాయి. కనిగిరి నుంచి పునుగోడు గ్రామానికి ముగ్గురు స్కూటీపై వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ముగ్గురు విద్యార్థులు గ్రామానికి సమీపంలోని చెరువులో ఈతకు వెళ్తున్నట్లు సమాచారం. ప్రమాదంలో చనిపోయిన ముగ్గురు యువకులు కనిగిరి విజేత కళాశాలకు చెందిన గౌతమ్, బాలాజీ, నజీర్ లుగా స్థానికులు గుర్తించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు... ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. చేతికి అందివచ్చిన కుమారుడు మృతి చెందడంతో వారి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరు అవుతున్నారు.

**ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదం**


ప్రకాశం జిల్లాలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు గేదెలను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ఏడుగురికి గాయాలు అయ్యాయి. మృతుడు అనంతపురం జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఆదివారం తెల్లవారుజామున ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రకాశం జిల్లా మార్కాపురం మండలంలోని తిప్పాయపాలెం సమీపంలో జాతీయ రహదారిపై ఈ ప్రమాదం జరిగింది. విజయవాడకు చెందిన శ్రీవెంకట కనకదుర్గ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు 32 మందితో ప్రయాణికులతో శనివారం రాత్రి అనంతపురానికి బయలుదేరింది. అయితే ఆదివారం తెల్లవారు జామున ప్రకాశం జిల్లా, మార్కాపురం మండలం, తిప్పాయపాలెం సమీపంలో జాతీయ రహదారిపైన బస్సు అదుపుతప్పి గేదెలను ఢీకొట్టింది. వెంటనే బస్సు పక్కనే ఉన్న పొలంలోకి బోల్తా పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్రేన్ సహాయంతో బస్సును తీశారు.

# అమరావతికి కేంద్రం ఇచ్చే రూ.15,000 కోట్లు అప్పు కాదు.క్లారిటీ ఇచ్చిన బీజేపీ



న్యూఢిల్లీ : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ లో ఆంధ్ర ప్రదేశ్ అంశాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్ విభజన హామీలను అమలు చేస్తామని ప్రకటించారు. రాజదాని అమరావతికి రూ 15 వేల కోట్ల ఆర్థిక సాయం చేస్తామని తెలిపారు. ఇక దీనిపై వైసీపీ నేతలు భిన్నంగా స్పందించారు. రాజధాని నిర్మాణానికి రూ. 15 వేల కోట్లు గ్రాంటా? లేక అప్పా? అనేది తేల్చాలని డిమాండ్ చేస్తున్నారు. తాజాగా దీనిపై బిజెపి నేతలు క్లారిటీ ఇచ్చారు. ఇది లోన్ కాదని.. ఇది 100 శాతం గ్రాంట్ అని సీఎం రమేష్ స్పష్టం చేశారు. అమరావతికి కేంద్రం ఇచ్చే రూ. 15,000 కోట్లు అప్పు కాదు రాష్ట్ర ప్రభుత్వం దాన్ని చెల్లించాల్సిన పనిలేదు అని, దీనికి పూర్తి బాధ్యత కేంద్రమే అని ఆయన తెలిపారు.

# ముగిసిన డెడ్‌లైన్.. ఐఏఎస్ అకాడమీకి రిపోర్టు చేయని పూజా ఖేద్కర్



న్యూఢిల్లీ: వివాదాస్పద ఐఏఎస్ ఆఫీసర్ పూజా ఖేద్కర్.. నకిలీ దివ్యాంగ, కుల ధ్రువీకరణ పత్రాలను సమర్పించిన కేసులో సస్పెన్షన్ ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. అయితే ముసోరిలోని లాల్ బహదూర్ శాస్త్రి అకాడమీలో జూలై 23వ తేదీ వరకు పూజా ఖేద్కర్ రిపోర్టు చేయాల్సి ఉంది. కానీ మంగళవారం ఆమె అకాడమీ వద్ద రిపోర్టు చేయలేదు. వివాదం తీవ్ర కావడంతో.. అకాడమీకి రావాలంటూ రీకాల్ చేశారు. ఆమె శిక్షణ కార్యక్రమాన్ని కూడా హోల్డ్‌లో పెట్టేశారు. ముసోరిలోని ఎల్‌బీఎస్ఎన్ఏఏ శిక్షణ సంస్థలో సివిల్ సర్వెంట్స్‌కు శిక్షణ ఇస్తున్న విషయం తెలిసిందే. మహారాష్ట్ర అదనపు చీఫ్ సెక్రటరీ నితిన్ గాద్రే జూలై 16వ తేదీన పూజా ఖేద్కర్‌కు లేఖ రాశారు. గవర్నమెంట్ వద్ద ట్రైనింగ్ పీరియడ్‌ను రద్దు చేసినట్లు ఆ లేఖలో తెలిపారు. అయితే ఆ లేఖకు పూజా సమాధానం ఇవ్వలేదని, అలాగే అకాడమీకి కూడా రిపోర్టు చేయలేదని చెప్పారు. ప్రొబెషనరీ ఆఫీసర్ పూజాను రిలీవ్ చేయాలని కోరుతూ మహారాష్ట్ర ప్రభుత్వాన్ని డీఓపీటీ శాఖ తన లేఖలో కోరింది. ఓబీసీతో పాటు పీడబ్ల్యూబీడీ కోటాను దుర్వినియోగం చేసినట్లు పూజా ఖేద్కర్‌పై ఆరోపణలు ఉన్నాయి. ఎక్కువ సార్లు పరీక్ష రాసేందుకు యూపీఎస్సీకి తప్పుడు సమాచారం ఇచ్చిన కేసులో ఢిల్లీ క్రైం బ్రాంచ్ పోలీసులు బుక్ చేశారు. ఖేద్కర్ కు చెందిన అన్ని డాక్యుమెంట్లను మళ్లీ పరిశీలించేందుకు ఏక సభ్య కమిటీని కేంద్రం ఏర్పాటు చేసింది.

# లోక్‌సభ స్పీకర్ కుమార్తె జాబ్‌పై విమర్శలు.. హైకోర్టులో పరువు నష్టం దావా



న్యూఢిల్లీ : లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె అంజలి బిర్లా ఐఆర్‌పీఎస్ అధికారిణిగా ఎంపికైన తర్వాత పెద్ద ఎత్తున సోషల్ మీడియా వేదికగా విమర్శలు వెల్లువెత్తాయి. తండ్రి ఓం బిర్లా పలుకుబడి ఉపయోగించి అంజలి ఉద్యోగం సంపాదించిందని.. యూపీఎస్సీ పరీక్షల్లో నెగ్గుకు రాగలిగారని నెటిజన్లు ట్రోల్స్ చేశారు. తన తండ్రి లోక్‌సభ స్పీకర్ కావడం కారణంగానే తొలి ప్రయత్నంలోనే అంజలి ఉద్యోగం సంపాదించగలిగిందని పోస్టులు తెగ వైరల్ చేశారు. సోషల్ మీడియా విమర్శలపై ఆమె న్యాయస్థానం మెట్లెక్కింది. తన పరువుకు భంగం కలిగించేలా దుష్ప్రచారం చేశారంటూ వాపోయింది. దీంతో ట్రోల్స్‌పై ఢిల్లీ హైకోర్టులో పరువు నష్టం దావా చేశారు. నిరాధార పోస్టుల్ని వెంటనే తొలగించేలా ఆదేశాలు ఇవ్వాలంటూ ఆమె ధర్మాసనాన్ని అభ్యర్థించారు. కావాలనే టార్గెట్ చేసుకుని సోషల్ మీడియాలో విమర్శలు చేస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆమె అభ్యర్థనను న్యాయస్థానం స్వీకరించింది. ఈ కేసులో ప్రతివాదులుగా మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, గూగుల్, ఎక్స్ (ట్విట్టర్), జాన్ డోను చేర్చారు. ఇటీవల కాలంలో యూపీఎస్సీ వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది. పూణెకు చెందిన పూజా ఖేద్కర్.. తప్పుడు పత్రాలు సమర్పించి ఐఏఎస్‌కు ఎంపిక కావడం పట్ల దేశ వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో ఆమె సర్వీస్‌ను నిలిపివేసింది. యూపీఎస్సీని ప్రక్షాళన చేయాలంటూ సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు డిమాండ్ చేశారు.

# కశ్మీర్‌లో ఎన్‌కౌంటర్..ఉగ్రవాదులను చుట్టుముట్టిన భద్రతా దళాలు..



న్యూఢిల్లీ : జమ్మూకశ్మీర్‌లోని కుప్వారాలో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. భారత సైన్యం, సీఆర్‌పీఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు ఉగ్రవాదులపై ఈ ఆపరేషన్ చేపట్టారు. 2 నుంచి 3 మంది ఉగ్రవాదులను భద్రతా బలగాలు చుట్టుముట్టాయని చెబుతున్నారు. ఈ ప్రాంతం ఎల్‌ఓసీకి ఆనుకుని ఉన్నందున ఈ గుంపు ఎల్‌ఓసీ నుంచి చొరబడినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కుప్వారాలోని లోలాబ్‌లోని ట్రూమ్‌ఖాన్ ప్రాంతంలో ఉగ్రవాదుల కార్యకలాపాల గురించి భద్రతా బలగాలకు ఇన్‌పుట్ అందింది. దీనిపై భద్రతా బలగాల సంయుక్త బృందం ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టింది. ఈ సమయంలో, తమను చుట్టుముట్టడం చూసి, ఉగ్రవాదులు కాల్పులు ప్రారంభించారు. ప్రతీకార కాల్పులతో ఎన్‌కౌంటర్ ప్రారంభమైంది. ప్రస్తుతం ఇరువైపులా భారీ కాల్పులు జరుగుతున్నాయి.

**పూంచ్‌లో ఉగ్రవాదులు చొరబడేందుకు ప్రయత్నించారు**


జమ్మూ ప్రాంతంలో ఉగ్రవాదులకు వ్యతిరేకంగా భద్రతా బలగాలు కూడా నిరంతరం ఆపరేషన్లు నిర్వహిస్తున్నాయి. మంగళవారం పూంచ్ జిల్లాలోని ఎల్‌ఓసీ (నియంత్రణ రేఖ)లోకి ఉగ్రవాదులు చొరబడేందుకు ప్రయత్నించగా, దానిని ఉగ్రవాదులు భగ్నం చేశారు. దీనికి సంబంధించిన సమాచారం వైట్ నైట్ కార్ప్స్ అందించింది. బట్టల్ సెక్టార్‌లో ఉగ్రవాదులు నీచమైన చర్యలకు పాల్పడ్డారు. తెల్లవారుజామున 3 గంటలకు బట్టల్ సెక్టార్‌లో ఉగ్రవాదులు చొరబాటుకు ప్రయత్నించారని వైట్ నైట్ కార్ప్స్ తెలిపింది. అప్రమత్తమైన ఆర్మీ జవాన్లు వెంటనే చర్యలు చేపట్టి కాల్పులు ప్రారంభించారు. ఉగ్రవాదులు కూడా కాల్పులు జరపగా, సైనికులు తగిన విధంగా స్పందించారు. ఈ విధంగా చొరబాటు యత్నం విఫలమైంది. భద్రతా బలగాలు ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. భారీ కాల్పుల మధ్య సైనికులు ఉగ్రవాదులను వెనక్కి రప్పించారని, అయితే ఒక సైనికుడు గాయపడ్డాడని చెబుతున్నారు. అతడిని చికిత్స నిమిత్తం చేర్చారు. భద్రతా బలగాలు ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి.

# రైల్వే ప్రయాణికులకు అదిరిపోయే శుభవార్త!



అమరావతి : భారత దేశంలో ప్రధానమైన ఆర్థిక వ్యవస్థలో ఒకటి రైల్వే శాఖ. నిత్యం లక్షల మంది రైల్వే ప్రయాణాలు చేస్తుంటారు. సుదూర ప్రాంతాలకు వెళ్లేవారు రైల్వే ప్రయాణం సురక్షితంగా భావిస్తుంటారు. సామాన్యుల నుంచి సంపన్నుల వరకు రైల్వే ప్రయాణం చేయడానికే ఇష్టపడుతుంటారు. టికెట్ ధర అందుబాటులో ఉంటుంది.. అన్నివసతులు ఉంటాయి. అందుకే రైలులో ప్రయాణం చేసేందుకు జనాలు మక్కువ చూపుతుంటారు. నిన్న పార్లమెంట్ లో 2024 వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టారు నిర్మలా సీతారామన్. ఈ బడ్జట్ లో రైల్వే శాఖ కు రూ. 2,62,200 కోట్లు కేటాయించినట్లు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. రైల్వే ప్రయాణికులకు అదిరిపోయే శుభవార్త అందించారు. వివరాల్లోకి వెళితే. రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కేంద్ర ప్రభుత్వం కేటాయింపులపై హర్షం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ లో రూ. 2.62 లక్షల కోట్ల రైల్వే బడ్జెట్ లో భద్రత కోసం రూ. 1.08 లక్షల కోట్లను వినియోగిస్తామని అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఇటీవల రైల్వే ప్రమాదాలు పెరిగిపోతున్న దృష్ట్యా పాత ట్రాక్స్ స్థానంలో కొత్త ట్రాక్స్, సిగ్నలింగ్ వ్యవస్థను మెరుగుపర్చుతామన్నారు. అంతేకాదు ఫ్లై ఓవర్స్, అండర్ పాసెస్ నిర్మాణం, కవచ్ ఇన్‌స్టాలేషన్ కోసం నిధులు వెచ్చిస్తామని అన్నారు. కవచ్ 4.0 లో ఎంతో ముఖ్యమైన 4,275 కిలో మీటర్ల ఆప్టికల్ ఫైబర్ కేబుల్, టెలికాం టవర్స్, RFID ట్రాక్ డివైస్, స్టేషన్ కవచ్, లోకో కవచ్ లను త్వరిత గతిలో ఇన్‌స్టాల్ చేస్తామని వెల్లడించారు. డిమాండ్ దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం ఆర్థిక సంవత్సరంలో 2500 జనరల్ కోచ్ లను తీసుకుంటామని.. మరో 10 వేల కోచ్ లను తయారు చేయనున్నట్లు వెల్లడించారు. వీటికి బడ్జెట్ లో నిధులు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఒక్కో రైలు మూడింట రెండు వంతుల సాధారణ కోచ్ లు, ఒక వంతు ఏసీ కోచ్ లుగా ఉండేలా చూసుకోవాలని అన్నారు.

## Defence sector gets 12.9 % of total Budget, Rajnath Singh thanks Nirmala Sitharaman



